ఓటెత్తిన ఉపాధ్యాయులు

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో **92.4% పోలింగ్**

అత్యధికంగా అనకాపల్లి జిల్లాలో **96 శాతం**, అతి తక్కువగా విశాఖ జిల్లాలో **87.57 శాతం**



ఏయూ హైస్కూల్‌లో ఓటు వేసి వచ్చిన ఉపాధ్యాయినులు

విశాఖ జిల్లాలో 87.57%

- 5,529 మందికిగాను ఓటు వినియోగించుకున్నది 4,842 మంది
- ఆనందపురం, పద్మనాభం మండలాల్లో 99 శాతం పోలింగ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): విశాఖ జిల్లాలో 5,529 మందికిగాను 4,842 (87.57 శాతం) మంది ఓటు వినియోగించుకున్నారు. పురుషులు 2,539 మందికి 2,235 మంది (88.02 శాతం), మహిళలు 2,990మందికి 2,607 (87.19 శాతం) మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అత్యధికంగా పద్మనాభంలోని పోలింగ్ కేంద్రంలో 85కి 84 మంది (99 శాతం), ఆనందపురంలో 44కి 43 మంది (99 శాతం) ఓటు హక్కు వినియోగించుకోగా...నగరంలోని పలు బూత్‌లలో 80 నుంచి 85 శాతం పోలింగ్ జరిగింది. భీమిలిలోని పోలింగ్ కేంద్రంలో 261కి 241 మంది (92.3 శాతం), చంద్రంపాలెంలో 908కి 763 మంది (84.03 శాతం), పెందుర్తిలో 954కి 863 (90.46 శాతం), మల్కాపురంలో 166కి 154 మంది (92.77 శాతం), గోపాలపట్నంలో 369కి 341(92.41 శాతం), ప్రేమ ఉన్నత పాఠశాలలో 265కి 244 మంది (92.08 శాతం), రైల్వేన్యూకాలనీలోని కేవీఎస్ఎం ఉన్నత పాఠశాలలో 500కి 408 (81.6 శాతం), గాజువాకలో 708కి 614 (86.72 శాతం), నడుపూరులో 101కి 96(95.05 శాతం) మంది, ఏయూ ప్రాథమిక పాఠశాలలో 747కి 620 (83) కంచరపాలెం పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటుచేసిన బూత్‌లో

... మిగతా 6వ పేజీలో

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): **ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారీ పోలింగ్ నమోదైంది. ఆరు జిల్లాల పరిధిలో మొత్తం 22,493 మంది ఓటర్లు ఉండగా, 20,783 మంది (92.4 శాతం) ఓటు హక్కు వినియోగించుకున్నారు. పురుషులు 13,508 మందికి 12,557 మంది, మహిళలు 8,985 మందికి 8,226 మంది ఓటు వేశారు. అత్యధికంగా అనకాపల్లి జిల్లాలో 2,885కి 2,776 (96.22 శాతం) మంది ఓటు వేయగా, అతి తక్కువగా విశాఖ జిల్లాలో 5529కి 4,842 మంది (87.57 శాతం) మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.**



గాజువాక పోలింగ్ కేంద్రం వద్ద బారులుతీరిన ఉపాధ్యాయులు

శ్రీకాకుళం జిల్లాలో 5,035కి 4,769 (94.72 శాతం), పార్వతీపురం మన్యంలో 2,333కి 2,187 (93.74 శాతం), విజయనగరం జిల్లాలో 5,223కి 3,912 (94.05 శాతం), అల్లూరి సీతారామరాజు జిల్లాలో 1,488కి 1,310 (88.04 శాతం) మంది ఓటు వేశారు. ఆరు జిల్లాల పరిధిలో ఉదయం పది గంటలకల్లా 21.74 శాతం, మధ్యాహ్నం 12 గంటలకు 57.71 శాతం, రెండు గంటలకు 79.54 శాతం ఓట్లు పోలయ్యాయి. సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ ముగిసేసరికి 92.4 శాతానికి చేరింది. ఆరు జిల్లాల నుంచి బ్యాలెట్ బాక్సులను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్‌కు తరలిస్తున్నారు. పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, వచ్చే నెల మూడో తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతుందని రిటర్నింగ్ అధికారి, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. కాగా 2019లో జరిగిన ఎన్నికల్లో 90 శాతం పోలింగ్ జరిగింది. ఈ పర్యాయం 2.4 శాతం ఎక్కువగా ఓట్లు పోలైనట్టు అధికారులు చెబుతున్నారు.

పోలింగ్ కేంద్రాల సందర్శన

పోటీలో ఉన్న అభ్యర్థులు పాకలపాటి రఘువర్మ శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, గాదె శ్రీనివాసులనాయుడు విజయనగరం, అనకాపల్లి, కోరెడ్ల విజయగౌరి విజయనగరం జిల్లాల్లోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

పోలింగ్ వివరాలు జిల్లాల వారీగా...

జిల్లా	మొత్తం ఓట్లు	పోలైన ఓట్లు	శాతం
శ్రీకాకుళం	5,032	4,769	94.72
పార్వతీపురం మన్యం	2,332	2,187	93.74
విజయనగరం	5,223	4,912	94.05
అల్లూరి సీతారామరాజు	1,488	1,310	88.04
విశాఖపట్నం	5,529	4,842	87.57
అనకాపల్లి	2,885	2,776	96.22
మొత్తం	22,493	20,783	92.4



ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ బాక్సులను భద్రపరిచిన ఏయూలోని స్ట్రాంగ్ రూమ్‌కు సీలు వేస్తున్న రిటర్నింగ్ అధికారి ఎంఎన్ హరేంధిర ప్రసాద్

ఒమిక్స్ (పల్సస్)లో ఏబీఆర్‌వై దుర్వినియోగం

- ఒక్కో ఉద్యోగి పేరిట మూడు గ్రీవెన్స్ ఐడీలు
- ఉద్యోగుల ఖాతాలు స్తంభింపజేసిన ఈపీఎఫ్ఓ
- సంస్థపై ఢిల్లీ కార్యాలయానికి ఫిర్యాదు



రుషికొండలోని ఒమిక్స్ (పల్సస్) కార్యాలయం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఒమిక్స్ ఇంటర్నేషనల్ ప్రైవేటు లిమిటెడ్ పేరుతో హెల్త్ కేర్ సేవలు అందిస్తున్న సంస్థ (పల్సస్) ఉద్యోగుల జీవితాలతో ఆటలాడుతోంది. ఒక ఉద్యోగి పేరుతో ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపీఎఫ్ఓ)కు మూడు గ్రీవెన్స్ ఐడీలు క్రియేట్ చేసి గందరగోళం సృష్టించింది.

జీతాలు చెల్లించడం లేదని రుషికొండలోని ఒమిక్స్ (పల్సస్) కార్యాలయం ఎదుట ఉద్యోగులు కొద్దిరోజులుగా ఆందోళనలు నిర్వహిస్తున్నారు. పీఎఫ్ కూడా విత్‌డ్రా చేసుకోనివ్వడం లేదని ఆరోపిస్తున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్ రోజ్‌గార్ యోజన (ఏబీఆర్‌వై)ను ఈ సంస్థ దుర్వినియోగం చేసిందని, అందుకే ఉద్యోగుల ఖాతాలు స్తంభింపజేశామని విశాఖపట్నం ప్రాంతీయ ఈపీఎఫ్ కార్యాలయం వెల్లడించడంతో ఉద్యోగులు హతాశులయ్యారు.

ఏబీఆర్‌వై ఏమిటంటే..?

కొవిడ్ సమయంలో ఉద్యోగాల నుంచి తొలగించిన వారిని తీసుకున్నా, లేదంటే కొత్తగా ఉద్యోగాలు సృష్టించినా ఆయా ఉద్యోగుల పేరుతో చెల్లించాల్సిన ఈపీఎఫ్ 24 శాతం (ఉద్యోగి వాటా 12 శాతం+యజమాని వాటా 12 శాతం) కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఈ పథకానికి నెలకు రూ.15 వేల కంటే తక్కువ జీతం ఉన్న ఉద్యోగులే అర్హులు. 2020 అక్టోబరు ఒకటి నుంచి 2022 మార్చి 31 వరకు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చారు. ఈ పథకాన్నే ఒమిక్స్ ఇంటర్నేషనల్ దుర్వినియోగం చేసిందని ఈపీఎఫ్ అధికారులు ఢిల్లీకి కూడా సమాచారం పంపించారు.

ఉద్యోగుల ఆందోళనతో వెల్లడి

ఒమిక్స్ యాజమాన్యం గత కొద్దికాలంగా ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదు. గట్టిగా అడిగిన వారిని హైదరాబాద్‌కు బదిలీ చేసింది. దాంతో కొందరు మానేసివేరే చోట చేరారు. అటువంటి వారు కొత్త కంపెనీలో పీఎఫ్ ఖాతా తెరవడానికి ప్రయత్నించగా ఫ్రీజ్ అయినట్టు తేలింది. ఉద్యోగికి ఈపీఎఫ్ఓ ఇచ్చే యూనివర్సిల్ అకౌంట్ నంబర్ (యుఏఎన్)పై మూడేసి చొప్పున గ్రీవెన్స్ ఐడీలు క్రియేట్ అయి ఉన్నాయని, అవన్నీ ఒమిక్స్ కార్యాలయంలో

... మిగతా 6వ పేజీలో

త్వరలోనే వైజాగ్ క్రూయిజర్

'గిల్ మెరైన్స్' సంస్థ సన్నాహాలు

- పోర్టు అనుమతించగానే ప్రారంభం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

విశాఖపట్నంలో స్థానికంగా క్రూయిజ్ టూరిజం ప్రారంభానికి సన్నాహాలు జరుగుతున్నాయి. అన్నీ అనుకున్నట్టుగా జరిగి, విశాఖపట్నం పోర్టు అనుమతులు ఇస్తే రెండు నెలల్లోనే ఫిషింగ్ హార్బర్ నుంచి రోజూ లోకల్ క్రూయిజర్ అందుబాటులో ఉంటుంది.



'గిల్ మెరైన్స్' క్రూయిజర్

పట్టుదలతో...

నాలుగేళ్ల క్రితం తుఫాన్ గాలులకు పోర్టు యాంకరేజ్ నుంచి తెన్నేటి పార్కు సమీపానికి కొట్టుకు వచ్చిన బంగ్లాదేశ్ నౌక ఎంవీ మాను ఫ్లోటింగ్ రెస్టారెంట్‌గా మార్చేందుకు ఆ రంగంలో అనుభవం ఉన్న 'గిల్ మెరైన్స్' సంస్థ ముందుకువచ్చింది. ఆ నౌకను యాజమాన్యం నుంచి కొనుగోలు చేసి ఏపీటీడీసీతో కలిసి రెస్టారెంట్‌గా మార్చేందుకు కృషిచేస్తోంది. దీనికి ఏపీసీజెడ్ఎంఏ నుంచి అనుమతులు రావలసి ఉంది. అటు ఆ ప్రయత్నం చేస్తూనే మరోవైపు విశాఖలో క్రూయిజ్ టూరిజం ఏర్పాటు చేయాలని సంకల్పించింది. ఇందుకోసం 'ఎంవీ సాయి వైష్ణవి' పేరుతో ఓ క్రూయిజర్‌ను సమకూర్చుకుంది. రెండు ఇంజన్లతో పనిచేసే ఈ చిన్నపాటి నౌకను డబుల్ డెక్‌తో సుమారు 100 మందికి సరిపడేలా రూపొందించారు. అప్పుడప్పుడు ఇందులో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నారు. ఫిషింగ్ హార్బర్ నుంచి పది కిలోమీటర్ల వరకు సముద్రం లోపలకు, ఇక్కడి నుంచి తెన్నేటి పార్కు వద్ద బంగ్లాదేశ్ నౌక వరకు వెళ్లి

... మిగతా 6వ పేజీలో

భక్తజన సంద్రం

- సముద్ర స్నానాలకు భారీగా తరలివచ్చిన భక్తులు

-7లో



గురువారం ఉదయం సముద్ర స్నానానికి వచ్చిన భక్తులతో కిక్కిరిసిన ఆర్‌కే బీచ్

1న ఏయూ వీసీగా రాజశేఖర్ బాధ్యతల స్వీకరణ?

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉప కులపతిగా నియమితులైన ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ వచ్చే నెల ఒకటో తేదీన బాధ్యతలు స్వీకరించనున్నట్టు తెలిసింది. ఖరగ్‌పూర్ ఐఐటీలో సీనియర్ ప్రొఫెసర్‌గా ఉన్న జీపీ రాజశేఖర్‌ను వీసీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కొద్దిరోజుల కిందట ఉత్తర్వులు విడుదల చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచే ఆయన సాంకేతికంగా బాధ్యతల్లో ఉన్నట్టు పరిగణిస్తారు. అయితే, అధికారికంగా మాత్రం శనివారం మధ్యాహ్నం బాధ్యతలు చేపట్టనున్నారు. వర్సిటీ వర్గాలు అందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నాయి.



నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

- జిల్లాలో విద్యార్థులు 83,001
- ప్రథమ సంవత్సరం 42,257, ద్వితీయ సంవత్సరం 40,744 మంది
- 87 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
- గదుల్లో సీసీ కెమెరాలు
- 4 ఫ్లైయింగ్ స్క్వాడ్లు, 9 సిట్టింగ్ స్క్వాడ్లు

మద్దిలపాలెం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) **ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు బోర్డు అధికారులు సర్వం సిద్ధం చేశారు. మార్చి ఒకటి నుంచి 15వ తేదీ వరకూ పరీక్షలు జరగనున్నాయి. ఇందుకోసం జిల్లాలో 87 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 83,001 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందులో ప్రథమ సంవత్సరం 42,257 (22,464 బాలురు, 19,793 బాలికలు), ద్వితీయ సంవత్సరం 40,744 (21,464 బాలురు, 19,280 బాలికలు) మంది ఉన్నారు. ప్రతిరోజూ ఉదయం 9 నుంచి 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. విద్యార్థులకు ఎలాంటి సమస్య తలెత్తినా జిల్లా ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్ 0891-2567561లో సంప్రతించవచ్చు.**



ఉదయం 9 గంటలకు పరీక్ష ప్రారంభమవుతుంది. నిమిషం ఆలస్యమైనా పరీక్షా గదుల్లోకి ప్రవేశం ఉండదు. అందుకే విద్యార్థులు 8.15 గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి. 8.30 గంటలకు లోనికి అనుమతిస్తారు. భీమిలి జోన్‌లో 11, మారికవలస జోన్‌లో 10, మధురవాడ జోన్‌లో 11, విశాఖ-1 జోన్‌లో 17, విశాఖ 2 జోన్‌లో 13, గాజువాక జోన్‌లో 13, పెందుర్తి జోన్‌లో

... మిగతా 6వ పేజీలో

వైసీపీ జిల్లా అధ్యక్షుని మార్పు?

- పరిశీలనలో తైనాల, వాసుపల్లి పేర్లు
- నగరంలోని కార్పొరేటర్లు, నేతలతో ఉత్తరాంధ్ర సమన్వయకర్త భేటీ రేపు



తైనాల విజయ్‌కుమార్



వాసుపల్లి గణేష్‌కుమార్

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్యే తైనాల విజయ్‌కుమార్‌ను నియమించాలని అధిష్ఠానం భావిస్తున్నట్టు సమాచారం. మరో మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పేరును కూడా పరిశీలిస్తున్నట్టు తెలిసింది. ఈ విషయమై పార్టీ ఉత్తరాంధ్ర సమన్వయకర్త, మాజీ మంత్రి కురసాల కన్నబాబు శనివారం నగరానికి వచ్చి నేతల నుంచి అభిప్రాయ సేకరణ చేసే అవకాశం ఉందని పార్టీ

... మిగతా 6వ పేజీలో

కనువిందుగా అప్పన్న నిత్యకల్యాణం

సింహాచలం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : వరాహలక్ష్మీనృసింహస్వామి ఆర్జిత నిత్యకల్యాణం భక్తులకు కనువిందుగా సాగింది. గురువారం వేకువజామున సుప్రభాతసేవతో మేల్కొలిపి ప్రభాతారాధనలు పూర్తిచేశారు.

భీమిలిలో 92.3 శాతం పోలింగ్

▸ ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నిక ▸ పటిష్టంగా పోలీసు బందోబస్తు



ఓటు వేసేందుకు క్యూ కట్టిన ఓటర్లు



పోలింగ్ కేంద్రం వద్ద పరిశీలిస్తున్న నగర సీపీ శంఖబ్రత బాగ్చి

భీమునిపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. పట్టణంలోని నూకాలమ్మ గుడివద్ద ఉన్న జీవీఎంసీ మహాత్మా గాంధీ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏర్పాటైన పోలింగ్ బూత్ నంబరు 123లో ఉదయం 8 గంటల నుంచి పోలింగ్ ప్రారంభమైంది. ఈ కేంద్రంలో మొత్తం 261 ఓటర్లుండగా, వీరిలో 241 మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీంతో మొత్తం ఓటింగ్ 92.3శాతం నమోదైంది. పోలీసు బందోబస్తు మధ్య ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉదయం నుంచి పోలీసు సీఐ సుధాకర్, కంట్రోల్ రూమ్ పోలీసు సీఐ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం పోలింగ్ కేంద్రానికి దూరంగా సారిపల్లి జంక్షన్‌లో ఏర్పాటు చేసిన కూటమి అభ్యర్థికి మద్ధతుగా ఏర్పాటు చేసిన ఏపీటీఎఫ్ శిబిరాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సందర్శించారు. పోలింగ్ సరళిని పార్టీ నాయకులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు నగర పోలీసు కమిషనరు శంఖబ్రత బాగ్చి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని మీడియాతో మాట్లాడుతూ సీపీ తెలిపారు. ఆయన వెంట విశాఖ నార్త్ ఏసీపీ అప్పలరాజు ఉన్నారు.

కాగా, ఎన్నికల ప్రిసైడింగ్ ఆఫీసరు జ్యోతిర్మయి ఆధ్వర్యంలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఉపాధ్యాయ ఓటర్లు ఇద్దరు ముగ్గురు చొప్పున ప్రశాంతంగా పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ సమయం ముగిసేసరికి ఈ కేంద్రంలో మొత్తం పురుష ఓటర్లు 142, స్త్రీ ఓటర్లు 74 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. అనంతరం, అభ్యర్థుల ఏజెంట్‌ల సమక్షంలో బ్యాలెట్ బ్యాక్స్‌కు సీలు వేసి సెక్టారు ఆఫీసరు వియ్యపు ధనకిశోర్, మండల ఎన్నికల డీటీ భాస్కర్‌రావు, పోలీసు బందోబస్తు ఆధ్వర్యంలో బాక్స్‌లను, పోలింగ్ సిబ్బందిని ప్రత్యేక బస్సులో నగరంలోని ఏఐ ఇంజనీరింగ్ కాలేజికి తరలించారు.

కాగా, సారిపల్లి జంక్షన్‌లో కూటమి అభ్యరి పాకలపాటి రఘువర్మ విజయానికి మద్ధతుగా టీడీపీ నాయకులు డీఏయన్ రాజు, వెంకటప్పుడు, అనిల్‌ప్రసాద్, నరేంద్రకుమార్, తాతినాయుడు, అప్పలనాయుడు, ఏపీటీఎఫ్ నాయకులు శ్రీను తదితరులు కృషి చేశారు. అలాగే, పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడుకు మురళీమోహన్, కనకల సన్యాసినాయుడు, రెడ్డిపల్లి అప్పలరాజు, గరికిన పరదేశి తదితరులు కృషి చేశారు. పీడీఎఫ్ మద్ధతు అభ్యర్థి కోరెడ్ల గౌరికి మద్ధతుగా సీఐటీయూ నాయకులు ఆర్‌ఎస్‌ఎన్ మూర్తి, యుటీఎఫ్ టీచర్లు కృషి చేశారు.

ఆనందపురంలో..

ఆనందపురం : ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో గురువారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్ కేంద్రం నెంబరు 122లో 44 ఓటర్లు ఉండగా 43 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ కేంద్రాన్ని విశాఖ జిల్లా పోలీస్ కమీషనర్ శంకబ్రతా బాగ్చి సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటలు వరకు పోలింగ్ నిర్వహించారు.

పద్మనాభంలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నిక

99 శాతం పోలింగ్



ఓటు వినియోగించుకుంటున్న ఉపాధ్యాయుడు

పద్మనాభం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : పద్మనాభంలోని ఎంపీపీ పాఠశాలలో ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన పోలింగు కేంద్రంలో గురువారం ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ఈ కేంద్రంలో 85 మంది ఓటర్లు ఉండగా, 84 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 99 శాతం ఓట్లు పోలయ్యాయి. వీరిలో పురుషులు 68 మంది, మహిళలు 16 మంది ఉన్నారు. పద్మనాభం ఎస్సై జె.సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించి 144 సెక్షన్‌ను పక్కాగా అమలు చేశారు. తహసీల్దారు కె.ఆనందరావు, భీమిలి ఈవోఆర్డీ కె.రమేష్ పోలింగు సరళిని ఎప్పటికప్పుడు పరిశీలించి ఎన్నికల కమీషన్‌కు నివేదిక సమర్పించారు. ఆయా పార్టీ మద్దతుదారులు ఎమ్మెల్సీ అభ్యర్థులు రఘువర్మ, శ్రీనివాసులనాయుడు, విజయగౌరిలకు మద్దతుగా శిబిరాలు నిర్వహించి ఓటు వేయడానికి వచ్చిన ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేశారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే గంటా



పోలింగ్ కేంద్రం వద్ద ఎమ్మెల్యే గంటా శ్రీనివాస్

కొమ్మాది, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి) ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా చంద్రంపాలెం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో గురువారం ప్రశాంతంగా ఎన్నిక ముగిసింది. మొత్తం 908మంది ఓటర్లకు 763 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. వీరిలో 401 మంది పురుషులు కాగా, 362 మంది మహిళలు ఉన్నారు. విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంఖబత్ర బాగ్చీ పోలింగ్ సరళిని పరిశీలించారు. చంద్రంపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల దరి టీడీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన శిబిరం వద్ద భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఎన్నికల సరళి గురించి పార్టీ శ్రేణులను అడిగి తెలుసుకున్నారు.

సాగర తీరంలో భక్తుల పుణ్య స్నానాలు



రుషికొండ బీచ్‌లో జాగరణ స్నానాలకు వచ్చిన జనసంద్రం



భీమిలి సాగరతీరంలో భక్తుల పుణ్యస్నానాలు

భీమునిపట్నం/సాగర్‌నగర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి సందర్భంగా బుధవారం రాత్రి శివనామ స్మరణతో జాగారం చేసిన భక్తులు గురువారం పవిత్ర గోస్తనీ సాగర సంగమ తీరంలో పుణ్యస్నానాలు ఆచరించారు. తెల్లవారుజాము నుంచి తండోపతండాలుగా భీమిలి తీరానికి తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భీమిలి సీఐ సుధాకర్, మెరైన్ సీఐ శ్రీనివాసరావు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసరాజుల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. విశాఖ నగర పోలీసు కమిషనరు శంఖబ్రత బాగ్చి, నార్త్ ఏసీపీ అప్పలరాజు తీరాన్ని సందర్శించి పోలీసు అధికారులకు ప్రమాదాల నివారణకు సూచనలు చేశారు. జోనల్ కమిషనరు ప్రసన్న వాణి పారిశుధ్య పరిస్థితులు పరిశీలించారు. పోలీసు ఔట్ పోస్టు నుంచి భక్తులకు ప్రమాద హెచ్చరికలను మైకు ద్వారా ప్రచారం చేశారు. గజ ఈతగాళ్ల అప్రమత్తమై కంటికిరెప్పలా భక్తులను చూశారు. మధ్యాహ్నం రెండు గంటల వరకూ వివిధ ప్రాంతాల నుంచి జన సంద్రం పోటెత్తింది. లోతు ఎక్కుగా వున్న ప్రమాదకర ప్రదేశాలలో సముద్ర స్నానాలు నిషేధం అన్న బోర్డులు ఏర్పాటు చేశారు. ఇసుకతో శివలింగాలను చేసి వాటికి ప్రత్యేక పూజలు, సూర్య నమస్కారాలు చేశారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు జీవీఎంసీ అధికారులు సదుపాయం కల్పించారు. భజన బృందాలు తీరానికి పెద్దసంఖ్యలో వచ్చాయి. తీరంలో సింహాద్రి అప్పన్న గంగిరెద్దుకు, బీచ్‌రోడ్‌లో ఏర్పాటు చేసిన సముద్రుడి విగ్రహం వద్ద భక్తులు పూజలు చేశారు. ట్రాఫిక్ ఎస్ఐ చిరంజీవి రాకపోకలను క్రమబద్ధీకరించారు. పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులకు సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్, వీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవాసంఘం సభ్యులు ప్రసాదం, మంచినీరు, చేపలుప్పాడ తీరంలో టీడీపీ నాయకులు పాసి త్రినాథ్‌కుమార్, కారి అప్పారావులు ప్రసాదాన్ని అందించారు. రుషికొండ, సాగర్‌నగర్ తీరాల్లో భక్తులు 'హరహరమహదేవ్ శంభోశంకర' అంటూ స్మరిస్తూ పుణ్యస్నానాలు ఆచరించారు. ఆరోగ్య శిబిరాలు ఏర్పా టు చేసి, నీరు, ప్రసాదాలు సమకూర్చారు.

కిక్కిరిసిన శివాలయాలు

పద్మనాభం: మండలంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా ముగిశాయి. గెద్దపేటలోని లక్ష్మీగణపతి సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో లింగోద్భవ సమయంలో అఖండ రుద్రాభిషేకం, పార్వతీపరమేశ్వరుల కల్యాణం, గురువారం రుద్రహోమం నిర్వహించారు. ఆలయ ట్రస్టీ నాదెండ్ల పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరిగాయి. పొట్నూరు ఉమానీలకంఠేశ్వరాలయం, పద్మనాభం నారాయణేశ్వరాలయంలో సామూహిక అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. పద్మనాభంలో పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు.



శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తురాలు

యువతలో కొండంత భక్తి



మెట్లమార్గంలో యువత

సింహాచలం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఆధునిక సమాజంలో యువతలో కొందరు పెడదోవ పడుతున్నా, అనేకమంది భక్తిమార్గంవైపు అడుగులేస్తున్నారు. వీరిలో కొండంత భక్తి పెరుగుతోందని చెప్పడానికి సింహాద్రినాథుని దర్శనానికి వస్తున్నవారిని చూస్తే తెలుస్తుంది. సింహగిరి మెట్లమార్గంలో ప్రతినిత్యం యువత సందడి కనిపిస్తుంది. తాజాగా పరీక్షలకు హాజరుకానున్న ఇంటర్ విద్యార్థులు రెండు, మూడు రోజులుగా అప్పన్న దర్శనానికి కాలినడకన మెట్లమార్గంలో పెద్దసంఖ్యలో వస్తున్నారు. ఈ నెల 25 నుంచి కొండదిగువ తొలిపావంచా అప్పన్నస్వామి విగ్రహం వద్ద కొబ్బరికాయ కొట్టి కాలినడకన మెట్లమార్గంలో సాక్షి ఆంజనేయస్వామిని దర్శించుకుని సింహగిరికి చేరుకుని అప్పన్నస్వామి సన్నిధిలో హుల్‌టికెట్లు ఉంచి అనేక మంది పూజలు చేశారు. కప్పస్తంభానికి ఆలింగనం చేసుకుని మొక్కుకున్నారు.

యువతిని రక్షించిన గజ ఈతగాళ్లు



బాధిత యువతి

భీమునిపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): భీమిలి గోస్తనీ తీరంలో గురువారం ఓ ప్రమాదవశాత్తు కెరటాల్లో కొట్టుకుపోతున్న యువతిని గజ ఈతగాళ్ల రక్షించి ఒడ్డుకు తీసుకువచ్చారు. దివీస్ కంపెనీలో పనిచేస్తున్న దశరథి తన కుటుంబంతో సముద్రస్నానం చేస్తుండగా తన కుమార్తె మౌనిక కొట్టుకుపోవడాన్ని గమనించలేకపోయారు. తీరంలో వున్న గజ ఈతగాళ్లు, పోలీసులు ఆమెను రక్షించి, ఒడ్డుకు తీసుకువచ్చారు. వెంటనే ఆ యువతిని భీమిలి ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్స చేయించాక సీఐ సుధాకర్ అంబులెన్స్‌ను రప్పించి సంగివలస ఎన్నారై ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం పరిస్థితి బాగానే ఉందని పోలీసులు తెలిపారు.

వాహనాల చోరీ నిందితుడికి ఏడాది జైలు

భీమునిపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : భీమిలి, ఆనందపురం పోలీసు స్టేషన్ల పరిధిలో మూడు ద్విచక్రవాహనాల చోరీకి పాల్పడిన నిందితుడు మూగి లక్ష్మణరావుకు ఏడాది జైలు శిక్ష విధిస్తూ భీమిలి కోర్టు తీర్పు నిచ్చింది. స్థానిక క్రైమ్ పోలీసు స్టేషన్ ఎస్ఐ సూర్యప్రకాష్ తెలిపిన వివరాలిలా వున్నాయి.

కాపులుప్పాడ డంపింగ్ యార్డు సమీపంలో ఆసనాల పెంటయ్య తన స్కూటీని గత ఏడాది ఏప్రిల్ 14న ఇంటిముందు పార్కు చేసుకున్నాడు. తర్వాత ఆ బైకు చోరీకి గురైంది. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు మూగి లక్ష్మణరావునునిందితుడిగా గుర్తించి కోర్టులో హాజరుపర్చారు. ఈ కేసులో పూర్వాపరాలు పరిశీలించిన పిదప భీమిలి కోర్టు మెజిస్ట్రేట్ డి.సౌజన్య మూడు నెలలు జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

కాగా, అదే నిందితుడు ఆనందపురం పోలీసుస్టేషన్ పరిధిలో మరో రెండు బైకులను కూడా చోరీకి పాల్పడ్డాడు. ఈ కేసులో నిందితుడికి 9 నెలలు జైలు శిక్షను మెజిస్ట్రేట్ సౌజన్య విధించారు. దీంతో పై రెండు కేసులలో మొత్తం ముద్దాయి లక్ష్మణరావుకు ఏడాది జైలు శిక్షను కోర్టు విధించిందని తెలిపారు.

నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

... 5వ పేజీ తరువాయి

12 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఏ జోన్ పరిధిలోని విద్యార్థులకు ఆ జోన్‌లోనే సెంటర్ ఇచ్చి దూరబారాన్ని తగ్గించారు.

సీసీ కెమెరాలు, స్క్వాడ్‌ల పర్యవేక్షణలో..

జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన 87 పరీక్షా కేంద్రాల్లోని 1,400 గదుల్లో సీసీ కెమెరాలు అమర్చారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ సీసీ కెమెరాల లైవ్ స్ట్రీమింగ్ ఉంటుంది. అంతేకాకుండా నాలుగు ఫ్లైయింగ్ స్క్వాడ్లు, 9 సిట్టింగ్ స్క్వాడ్లు, ఆర్‌ఐవో, డీవీఈవో బృందాలు పరీక్షలను పర్యవేక్షిస్తాయి. పరీక్షా హాలులోకి ఇన్విజిలేటర్లు, విద్యార్థులు ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకువెళితే క్రిమినల్ చర్యలు తీసుకుంటారు. పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించారు.

15 స్టోరేజీ పాయింట్లు...

పరీక్షలకు సంబంధించి మూడు సెట్‌ల ప్రశ్నపత్రాలను స్టోరేజ్ పాయింట్లుగా నిర్ణయించిన 15 పోలీస్ స్టేషన్లకు ఇప్పటికే తరలించారు. పరీక్ష రోజున ఇంటర్ బోర్డు డ్రా తీసి ఏ నంబర్ సెట్ అనేది జిల్లా బోర్డు అధికారులకు తెలియజేస్తుంది. చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులు ఉదయం 8.30 గంటలకు స్టేషన్ల నుంచి డ్రాలో వచ్చిన సెట్‌ను తీసుకుని సెంటర్లకు వెళ్లాలి. 8.45 గంటలకు సెట్ ఓపెన్ చేసి 8.55 గంటలకుకు ప్రశ్నపత్రాలను విద్యార్థులకు అందజేయాలి.

విద్యార్థులు అరగంట ముందే చేరుకోవాలి..

- ఆర్ఐవో మురళీధర్

జిల్లాలోని 87 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాం. విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవడం మంచిది. కేంద్రాల్లో సిబ్బంది, విద్యార్థులు డిజిటల్ పరికరాలు, ఫోన్లు తీసుకుని వెళ్లడానికి అనుమతి లేదు. ఎవరి వద్ద అయినా నిషేధిత పరికరాలు లభ్యమైతే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం. మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా సీసీ కెమెరాలు, స్క్వాడ్లు ఏర్పాటు చేశాం.

విశాఖ జిల్లాలో 87.57%

... 5వ పేజీ తరువాయి

421కి 371 మంది (88.12 శాతం) ఓటు హక్కు వినియోగించుకున్నారు.

జిల్లాలోని 13 పోలింగ్ కేంద్రాల్లో గురువారం ఉదయం ఎనిమిది గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. మొదటి గంట కొంత మందకొడిగా సాగింది. తొమ్మిది గంటల తరువాత పుంజుకుంది. ఉదయం పది గంటలకు 21.7 శాతం, మధ్యాహ్నం 12 గంటలకు 44.04 శాతం, రెండు గంటలకు79.54 శాతం, సాయంత్రం 4 గంటలకు 87.57 శాతం పోలింగ్ జరిగింది.

పోలింగ్ కేంద్రాల వద్ద విస్తృత బందోబస్తు ఏర్పాటుచేశారు. 144 సెక్షన్ అమలుచేశారు. పోటీలో ఉన్న అభ్యర్థుల పక్షాన మద్దతుదారులు హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటుచేసి ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మకు మద్దతుగా టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు హెల్ప్‌డెస్క్‌లలో ఉదయం నుంచి సాయంత్రం వరకూ ఉన్నారు.

జిల్లా పరిశీలకుని పర్యటన

ఏయూ ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ రైల్వేన్యూకాలనీలో కేవీఎస్‌ఎం బాలికల పాఠశాలలో కేంద్రాన్ని తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేశారు. కాగా కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి కలెక్టర్ ఆరు జిల్లాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు.

ఒమిక్స్ (పల్సస్)లో ఏబీఆర్‌వై దుర్వినియోగం

... 5వ పేజీ తరువాయి

హెచ్‌ఆర్ విభాగం చేసిందని, ఒకటి కంటే ఎక్కువ గ్రీవెన్స్ ఐడీలు ఉంటే ఖాతా పనిచేయదని అధికారులు చెప్పడంతో ఉద్యోగులు కంగుతిన్నారు. ఇప్పుడు ఎక్కడకు వెళ్లినా తమకు ఈపీఎఫ్ కట్టుకునే అవకాశం లేకుండా పోయిందని వాపోతున్నారు.

28న పరిష్కరిస్తామని హామీ

ఉద్యోగుల సమస్యలన్నింటినీ ఫిబ్రవరి 28న పరిష్కరిస్తామని ఉద్యోగులకు హెచ్‌ఆర్ విభాగం ద్వారా పల్సస్ యాజమాన్యం తెలియజేసింది. పెండింగ్ జీతాలతో పాటు ఈపీఎఫ్ ఖాతాల సమస్య కూడా పరిష్కరిస్తామని వెల్లడించింది. ఈ సంస్థను నిర్వహిస్తున్న 'పల్సస్ సీఈఓ గేదెల శ్రీనుబాబు' ఈపీఎఫ్ ఖాతాల స్తంభనలో తమ తప్పు లేదని చెప్పడం గమనార్హం.

త్వరలోనే వైజాగ్ క్రూయిజర్

... 5వ పేజీ తరువాయి

వస్తున్నారు. ఏపీటీడీసీతో కలిసి జాయింట్ వెంచర్ కింద 'వైజాగ్ క్రూయిజర్' పేరుతో దీనిని నడపాలని విశాఖపట్నం పోర్టు యాజమాన్యానికి అనుమతుల కోసం దరఖాస్తు చేశారు. అది పోర్టు అధికారుల పరిశీలనలో ఉంది.

అన్ని వర్గాలకు అందుబాటులో

సురేందర్‌సింగ్, గిల్ మెరైన్స్ యజమాని

వైజాగ్ క్రూయిజర్‌ని అన్ని వర్గాలకు అందుబాటులో ఉంచాలని భావిస్తున్నాము. పుట్టినరోజు వేడుకలు, ఫ్రెండ్స్ పార్టీలు, పెళ్లిరోజు వేడుకలు చేసుకోవడానికి డెక్ పార్టీలు ఏర్పాటుచేస్తాము.

అలాగే ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం విడివిడిగా ప్యాకేజీలు పెట్టి బృందాలుగా సముద్రంలోకి తీసుకువెళతాము. క్రూయిజర్‌లోనే ఉదయం టిఫిన్లు, మధ్యాహ్నం భోజనం, రాత్రి డిన్నర్ ఏర్పాట్లు ఉంటాయి.

ఏ ప్యాకేజీ కావాలంటే అది ఎంచుకోవచ్చు. అనుమతులు రాగానే ప్యాకేజీల వివరాలు ప్రకటిస్తాం.

వైసీపీ జిల్లా అధ్యక్షుని మార్పు?

... 5వ పేజీ తరువాయి

వర్గాలు పేర్కొంటున్నాయి. వైసీపీ జిల్లా అధ్యక్షుడుగా ప్రస్తుతం మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కొనసాగుతున్నారు. అమర్‌నాథ్‌ను అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గ సమన్వయకర్తగా అధిష్ఠానం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమర్‌నాథ్ స్థానంలో మరొకరికి పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని అధిష్ఠానం నిర్ణయించినట్టు తెలిసింది. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయ్‌కుమార్, వాసుపల్లి గణేష్‌కుమార్, మళ్ల విజయప్రసాద్ పేర్లను పరిశీలించినట్టు సమాచారం. మళ్ల విజయప్రసాద్ వ్యాపార నిమిత్తం ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్నారని, అక్కడి నుంచి వచ్చి వెళుతున్నందున పార్టీ అధ్యక్ష బాధ్యతలను ఆయనకు ఇవ్వడం సముచితం కాదని జిల్లాకు చెందిన నేతలు కొందరు పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డికి చెప్పడంతో మిగిలిన ఇద్దరి పేర్లను పరిశీలనలోకి తీసుకున్నట్టు చెబుతున్నారు. తైనాల గతంలో పార్టీ జిల్లా అధ్యక్షుడిగా, పార్లమెంట్ పరిశీలకుడిగా పనిచేశారు. వీరిద్దరిలో అధ్యక్ష బాధ్యతలు ఎవరికి అప్పగించాలనే దానిపై క్యాడర్ నుంచి అభిప్రాయాలు సేకరించాల్సిందిగా ఉత్తరాంధ్ర సమన్వయకర్త కురసాల కన్నబాబును అధిష్ఠానం ఆదేశించిందని, ఆయన వచ్చేనెల ఒకటిన (శనివారం) నగరానికి వస్తారని చెబుతున్నారు. ఈ సమావేశానికి హాజరుకావాలని ఇప్పటికే పార్టీకి చెందిన కార్పొరేటర్లు, ఇతర నేతలకు సమాచారం అందింది.

విశాఖ-షాలిమార్ మధ్య మార్చి 11 నుంచి ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల సౌకర్యార్థం విశాఖ-షాలిమార్ మధ్య ప్రత్యేక రైళ్లను ప్రవేశపెడుతున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు.

08508 నంబరు గల రైలు మార్చి 11 నుంచి ఏప్రిల్ 29 వరకు ప్రతి మంగళవారం ఉదయం 11.20 గంటలకు విశాఖలో బయలుదేరి మరుసటి రోజు వేకువన 3 గంటలకు షాలిమార్ చేరుతుంది.

తిరుగు ప్రయాణంలో 08507 నంబరు గల రైలు మార్చి 12 నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రతి బుధవారం ఉదయం 5 గంటలకు షాలిమార్‌లో బయలుదేరి అదేరోజు రాత్రి 8.50 గంటలకు విశాఖ చేరుతుంది. ఈ సర్వీసులు సింహాచలం, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం రోడ్డు, పలాస, బ్రహ్మపూర్, బలుగావ్, ఖుర్దారోడ్డు, భువనేశ్వర్, కటక్, జైపూర్-కోయిన్జార్ రోడ్డు, బద్రక్, బాలసోర్, ఖరగ్‌పూర్, సంత్రాగచ్చి మీదుగా రాకపోకలు సాగిస్తాయన్నారు.

రూ.కోటితో ఎంవీపీ కాలనీ నర్సరీ అభివృద్ధి

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీలోని వీఎంఆర్డీఏ సెంట్రల్ నర్సరీలో కోటి రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులను కమిషనర్ విశ్వనాథన్ గురువారం పరిశీలించారు. అత్యంత రద్దీ ప్రదేశంలో ఉన్న ఈ నర్సరీని ప్రతి ఒక్కరూ సందర్శించేలా ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని, ఇళ్లలో పెంచుకునే అన్ని రకాల మొక్కలు తక్కువ ధరతో అందుబాటులో ఉండేలా చూడాలని ఇన్‌చార్జి డీఎఫ్‌వో సుజాత శివానీకి సూచించారు. రూ.కోటితో చేపట్టిన పరిపాలన భవనం, పవర్‌రూమ్‌తో అంతర్గత రహదారులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.



ప్రేమసమాజం కౌంటింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు స్లిప్పులు అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



మల్కాపురంలో ఓటింగ్ తీరు పరిశీలిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చి



ఏయూ హైస్కూలులో ఓటు హక్కు వినియోగించుకున్న మహిళా ఉపాధ్యాయులు

ఓటుకు పోటెత్తిన టీచర్లు

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు టీచర్లు పోటెత్తారు. జిల్లాలో మొత్తం 13 కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ నుంచి కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్ పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. భీమిలి, మల్కాపురంలో కేంద్రాలను నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి పరిశీలించారు. నడుపూరు హైస్కూల్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పరిశీలించగా, ఏయూ వద్ద దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ ఓటరు స్లిప్పులను పంపిణీ చేశారు. - విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి



ఏయూ హైస్కూలు పోలింగ్ కేంద్రంలో ఎన్నిక తీరును పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ చిరంజీవిరావు




ఉపాధ్యాయురాలికి సహకరిస్తున్న మహిళా పోలీసు



ఏయూ హైస్కూలు పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ తీరును పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు ఎంఎం నాయక్, కలెక్టర్ హరేంధిరప్రసాద్

తీరం... జన సంద్రం



జన సంద్రాన్ని తలపిస్తున్న ఆర్‌కే బీచ్

శివరాత్రి జాగారం అనంతరం సముద్ర స్నానాలు ఆచరించేందుకు భక్తులు తీరానికి వెల్లువలా తరలివచ్చారు. నగరంలోని ఆర్‌కే బీచ్, రుషికొండ, అప్పికొండ తీర ప్రాంతాలు జన సంద్రాన్ని తలపించాయి. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. గజ ఈతగాళ్లతో రక్షణ కల్పించారు. భీమిలి తీరాన్ని సీపీ శంఖ బ్రత బాగ్చి పరిశీలించి, సిబ్బందికి సూచనలిచ్చారు.

- విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి





కుటుంబ సభ్యులతో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు



ఆర్‌కే బీచ్‌లో ఇసుకతో శివలింగం తయారుచేసిన దృశ్యం



తీరంలో పూజలు చేస్తున్న మహిళలు

పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నిక

83 శాతం పోలింగ్

4:12 గంటల తరువాత వచ్చిన ఉపాధ్యాయురాలిని వెనక్కిపంపిన సిబ్బంది

సిరిపురం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంత వాతావరణంలోని జరిగాయి. ఆంధ్రయూనివర్సిటీ ప్రాథమిక పాఠశాలలో 114 నెంబర్ రూమ్ 4వ పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. 8 నుంచి 10 గంటల మధ్య ఉపాధ్యాయులు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తదుపరి 10 నుంచి 12 మధ్యలోని ఓటింగ్ కాస్త నెమ్మదించింది. మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల మధ్యలో ఉపాధ్యాయులు కాస్త ఎక్కువగా వచ్చి ఓటు వేశారు. మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల మధ్యలోని ఓటింగ్ శాతం మరింతగా పెరిగింది.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలోని ఏయూలోని 114 నెంబర్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ సజావుగా సాగుతోందన్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. బరిలో పది మంది అభ్యర్థులు ఉన్నారన్నారు. మొత్తం 123 పోలింగ్ కేంద్రాల్లోని 22,493 ఓట్లు ఓటు హక్కు వినియోగించుకునే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుమారు 80 నుంచి 90 శాతంపైగా ఓటింగ్ నమోదయ్యే అవకాశం ఉందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఏమీ లేవని తెలిపారు. ఆయనతో ఎన్నికల పరిశీలకులు ఎం.ఎం.నాయక్ ఉన్నారు.



ఓటు వేసేందుకు క్యూలో నిల్చున ఉపాధ్యాయులు

ప్ల కార్డుల ప్రదర్శన

ఏయూలోని 114 నెంబర్ పోలింగ్ కేంద్రానికి బయట కూటమి బలపర్చిన అభ్యర్థి, పీడీఎఫ్ అభ్యర్థి ఓటు వేయాలంటూ ప్లకార్డులు, సీరియల్ గుర్తుతో సంబంధిత నాయకులు బూత్‌ల ద్వారా అవగాహన కల్పించారు.

పోలింగ్ కేంద్రానికి ఎమ్మెల్సీ చిరంజీవిరావు

ఏయూలోని 114 నెంబర్ పోలింగ్ కేంద్రానికి దగ్గర బూత్ వద్దకు ఎమ్మెల్సీ చిరంజీవిరావు వచ్చారు. కాసేపు ఉండి అక్కడపరిస్థితులను కూటమి నాయకులు బైరెడ్డి పోతన్నరెడ్డి, చోడే పట్టాభిలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉపాధ్యాయులతో మాట్లాడారు.

వెనక్కి పంపేసిన పోలింగ్ సిబ్బంది

పోలింగ్ సమయం పూర్తి కావడంతో వచ్చిన ఉపాధ్యాయురాలిని పోలింగ్ సిబ్బంద ఓటు వేయకుండానే వెనక్కి పంపేశారు .సమయం అయిపోయిన తర్వాత ఆమె రావడంతో అధికారులు లోపలకు అనుమతించలేదు . సాయంత్రం 4.12 గంటల వచ్చిన ఆమె సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని అనుకున్నానని చెప్పడం గమనార్హం. ఇదిలావుండగా 3.50 నుంచి మైక్ ద్వారా తహశీల్దార్ ఇంకా ఎవరైనా ఓటు వేసేందుకు ఉన్నారా...అని సమాచారం సైతం అందజేశారు.

మొత్తం పోలింగ్ బూత్‌లోని 747 మంది ఓటర్లు ఉండగా అందులోని పురుష ఉపాధ్యాయులు 351 మంది , మహిళా ఉపాధ్యాయులు 396 మంది ఉన్నారు.అయితే పురుష ఉపాధ్యాయులు 293 ఓట్లు వేయగా, మహిళా ఉపాధ్యాయులు 327 మంది ఓట్లు వేశారు.మొత్తం కలిపి 620 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మొత్తంగా 83 శాతంగా ఈ బూత్‌లోని పోలింగ్ ప్రక్రియ జరిగింది.

4 గంటల తరువాత వచ్చిన ఉపాధ్యాయురాలిని

సినిమా గైడ్

- **శబ్దం :** సంగం, శారద, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ- 2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక),
- **మజాకా :** శ్రీ వెంకటేశ్వర-1, రమాదేవి, శ్రీరామా, గోకుల్, కామేశ్వరి, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), లిఖిత (శ్రీహరిపురం),
- **డ్రాగన్ :** జగదాంబ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి),
- **తండేల్ :** శ్రీవెంకటేశ్వర, శ్రీలీలామహల్, నరసింహ(గోపాలపట్నం), అరుణ (పెదగంట్యాడ)
- **సంక్రాంతికి వస్తున్నాం :** మెలోడి, జగదాంబ, కాంతి, శ్రీనరసింహ (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), తాతా, రాములమ్మ (తగరపువలస)
- **డాకు మహారాజ్ :** శరత్, మోహిని కాంప్లెక్స్, శ్రీకన్య హెవెన్ (గాజువాక), గణేష్, సప్తగిరి (తగరపువలస)
- **గేమ్ ఛేంజర్ :** మెలోడి, సంగం, కామేశ్వరి, కన్య కాంప్లెక్స్, మోహిని కాంప్లెక్స్ (గాజువాక), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-2 (పెందుర్తి) రాములమ్మ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 33, టమాటా 14, వంకాయలు (తెలుపు)20, వంకాయలు (నలుపు) 15, బెండకాయలు 42, పచ్చిమిర్చి 26, కాకరకాయలు 36, బీరకాయలు 60, ఆనపకాయ 16, కాలీఫ్లవర్ 14, క్యాబేజి 12, క్యారెట్ 28 దొండకాయలు 32, బంగాళ దుంపలు 14, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 62, అల్లం (పాతది)52, బరబాటి 30, ముల్లంగి 20, నిమ్మకాయలు (కిలో) 65, బద్దచిక్కుడు 26, దోస కాయలు 24, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 32, కీరదోస 26, కాప్సికమ్ 38, పొట్లకాయ (పెద్దది) 28, చేమ దుంపలు 38 చిలగడదుంపలు 40, కంద 64, దేముడు చిక్కుడు 40, గోరు చిక్కుడు 36, కూర పెండలం 26, బ్రకోలి 55 , నూల్‌కోల్ 30, పనసపొట్టు 200, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 15, పుదీన (కట్ట) 4, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 80, బూడిద గుమ్మడికాయ 30, క్రపెండలం 22, మామిడి అల్లం 46, బొప్పాయి 42, జామకాయలు (కిలో) 60.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)

విశాఖపట్నం	482
విజయనగరం	486
శ్రీకాకుళం	486

చికెన్ ధరలు

బ్యాగ్

రైతు ధర	71
లైవ్ ధర	91
విత్ స్కిన్	152
స్కిన్‌లెస్	162

భక్తజన సంద్రం



ఆర్కే బీచ్‌లో పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు

బీచ్ రోడ్డు, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : విశాఖలో శివరాత్రి జాగరణ ఉత్సవాల ఘనంగా జరిగాయి. ప్రదానంగా ఆర్కే బీచ్‌కు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. రాతంతా జాగారం నిర్వహించి ఉదయాన్నే పుణ్యస్నానాలు చేయడానకి తీరానికి ఏరుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరతలి రావడంతో సముద్రతీరం కిక్కరిసిపోయింది.

పెద్ద ఎత్తున వచ్చిన జన సమూహం రక్షణార్థం ప్రత్యేకంగా సుమారు 160 మంది పోలీసులు గస్తీ నిర్వహించారు. 50 మంది గజ ఈతగాళ్ల సముద్రంలో 50 బోట్లతో బీచ్ లోపల పహారా కాశారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీస్ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. జాయింట్ వీల్‌తో పాటు బారీ లైట్ సెట్టింగ్‌ల మధ్య బీచ్ ప్రాంతమంతా కళకళలాడింది.

నలుగురిని రక్షించిన గజ ఈతగాళ్లు

సముద్ర కెరటాల్లో చిక్కుకున్న నలుగురి ప్రాణాలను గార్డ్స్ రక్షించారు. సముద్రంలో మునిగిపోయే వారిని కాపాడేందుకు నేవీ, మెరైన్ పోలీసు విభాగాలు అధికారులు గజ ఈతగాళ్లకు శిక్షణ అందిస్తారు.

ఆర్కెబీచ్‌లో గురువారం వేకువజాము నుంచి ఎటుచూసినా సందడి కనిపించింది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో బీచ్ ప్రాంతం కోలాహలంగా మారింది. పెద్దలు, పిన్నలు అ తేడా లేకుండా అందరూ ఉల్లాసంగా గడిపారు. ఎక్కువగా సముద్రంలో స్నానాలు చేసేందుకు ఆసక్తి చూపారు. తీరంలో పూజలు చేశారు.

హనుమ వినయవిధేయతలు గొప్పవి

ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు

కొమ్మాది, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి) : అప్రతిహస పరాక్రమం, గొప్ప వినయవిధేయతలతో పాటు శత్రువులో ఉన్న మంచిని కూడా కీర్తించగల పక్షపాత రహిత బుద్ధి హనుమంతుడి సొంతమని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పేర్కన్నారు. కొమ్మాదిలోని గాయత్రి మహిళా కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న సంపూర్ణ రామాయణ ప్రవచనాల్లో భాగంగా సుందరకాండలోని రావణుడికి హనుమకు మధ్య సంవాదంపై వివరించారు. హమమంతుడి పరాక్రమం బుద్ధి వైభవాల ముందు ఎవరూ సరిపోరని, తనకు బ్రహ్మా వరం ఉన్నప్పటికీ బ్రహ్మాస్త్రానికి హనుమ కట్టుబడి ఉండటం ఆయన భక్తి, వినయాన్ని తెలియజేస్తుందన్నారు. తనను నమ్ముకున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ సీతమ్మ కాపాడుతుందని తెలిపారు. సుగ్రీవుడు చెప్పినట్టుగా సీతమ్మ దర్శనం చేసుకున్న హనుమ రావణాసురుడిని చూసి అతడికి కొన్ని హిత వాక్యలు చెప్పాలని నిర్ణయించుకుని అశోకవనమును భంజించుట, ఎనభైవేల మంది రాక్షసులు, ఎనిమిది మంది మంత్రిసూతులు, అయిదుగురు సేవాగ్రనాయకులను పరిమార్చిన విదంగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అష్టలక్ష్మీ దేవాలయం ధర్మకర్త అన్నంరాజుసత్యనారాయణ, గాయత్రి పరిషత్ కార్యదర్శి ఆచార్య సోమరాజు తదితరులు పాల్గొన్నారు

భక్తులకు ప్రసాదం పంపిణీ



ప్రసాదం అందజేస్తున్న టీడీపీ నేతలు పట్టాభిరామ్, పోతన్న రెడ్డి తదితరులు

పెదవాల్తేరు, ఫిబ్రవరి 27 : (ఆంధ్రజ్యోతి) : మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని సముద్ర స్నానాలకు వచ్చిన భక్తులకు టీడీపీ నేతలు బైరెడ్డి పోతన్నరెడ్డి, కాళ్ళ శంకర్ అధ్వర్యంలో ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బోజుడే వెంకట పట్టాబిరామ్ విచ్చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాళ్ల శంకర్, కంబాపు శివరెడ్డి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ల్యాబ్ పరికరాలపై ఏయూ అధికారుల ఆరా

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్ర యూనివర్సిటీలోని పార్మా అండ్ ఫుస్టింగ్ ల్యాబ్‌కు మంజూరైన పరికరాలను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమైన వర్సిటీ అధికారుల తీరుపై ఏయూకు ఎందుకంత నిర్లక్ష్యం శీర్షికన బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై వర్సిటీ స్పందించారు.అసలేమి జరిగిందన్న దానిపై రిజిస్ట్రార్ అధికారులను అడిగి తెలుసుకున్నట్టు తెలిసింది. ల్యాబ్ ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేస్తే ఎలా ఉంటుందన్న దానిపై మాట్లాడినట్టు చెబుతున్నారు. కొత్త వీసీ వచ్చిన తరువాత దీనిపై కీలక నిర్ణయాన్ని తీసుకునే అవకాశంఉందని చెబుతున్నారు. ఈలోగా వారంటీ పూర్తయిన పరికరాలపై ఏం చేయాలన్న దానిపై నిపుణుల సలహా తీసుకోనున్నారు. బిల్లులు చెల్లించాల్సి ఉన్న సంస్థకు చెల్లింపులు విషయాన్ని కొత్త వీసీతో చర్చించి నిర్ణయం తీసుకుంటారని చెబుతున్నారు. కోట్లాది రూపాయలు విలువజేసే పరికరాలు నిర్లక్ష్యంగా వదిలేయడంపై వర్సిటీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడమేంటని పలువురు సీనియర్ ప్రొఫెసర్లు ప్రశ్నిస్తున్నారు.

నేడు శోభాయాత్ర

మధురవాడ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో విశ్వశాంతి కోసం శుక్రవారం పీఎం పాలెం క్రికెట్ స్టేడియం నుంచి అష్టలక్ష్మీ ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించనున్నట్టు సంస్థ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

దేశ ప్రగతికి యువ వైద్యులు కృషిచేయాలి

- గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలందించాలి
- మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

బీచ్ రోడ్డు, ఫిబ్రవరి 27, (ఆంధ్రజ్యోతి): దేశ ప్రగతికి యువ వైద్యులు కృషి చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం నిర్వహించిన ఆంధ్ర మెడికల్ కాలేజీ 97వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పక్కా ప్రణాళిక, కఠోర శ్రమతో లక్ష్యం చేరుకుంటారన్నారు. డాక్టర్‌గా పట్టా పొందిన తరువాత యువ వైద్యులు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్య రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించేలా యువత ముందుకు సాగాలన్నారు. ఏ దేశానికి వెళ్లినా మాతృభూమిని మర్చిపోకూడదని సంస్కృతి, సంప్రదాయాలకు కట్టుబడి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఇండియన్ సొసైటీ ఆఫ్ ఓటాలజీ మాజీ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్‌కేఈ అప్పారావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద, వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ వి.మన్మథరావు, డాక్టర్ జి.రాజేంద్రప్రసాద్ వైద్య విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఏఎంసీ గ్యాడ్యుయేషన్ డేలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు జ్ఞాపికను అందిస్తున్న వైద్యులు

శివరాత్రి ఆర్టీసీ స్పెషల్స్ ఆదాయం రూ.20 లక్షలు

ద్వారకా బస్‌స్టేషన్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి సందర్భంగా నడిపిన ప్రత్యేక సర్వీసుల ద్వారా ఆర్టీసీ విశాఖ రీజియన్‌కు రూ.20లక్షల ఆదాయం సమకూరింది. జిల్లాలోని వివిధ ప్రముఖ ఆలయాలకు రాకపోకలు సాగించే భక్తులకు వీలుగా ఆర్టీసీ బుధవారం 250 బస్సులు నడిపింది.

సాగరతీరాల్లో శివరాత్రి స్నానాలకు వెళ్లే వారికోసం గురువారం 50 బస్సులు ఆపరేట్ చేసింది. మొత్తం 300 ప్రత్యేక సర్వీసులు నడపడం ద్వారా ఈ ఆదాయం వచ్చిందని రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు తెలిపారు.

స్క్రాప్ మెటల్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం



స్క్రాప్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న నేవీ అధికారులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : తూర్పు నౌకాదళం డాక్‌యార్డులో మెటల్ స్క్రాప్ ప్రాసెసింగ్ యూనిట్‌ను గురువారం ప్రారంభించారు. ఇక్కడ యుద్ధనౌకలు, సబ్‌మెరైన్లు, ఇతర అనుబంధ నౌకల నిర్వహణ, మరమ్మతులు భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. వీటి వల్ల వచ్చే కార్బన్ వ్యర్థాలను తగ్గించడానికి, తుక్కు సేకరించి ఒకచోట ప్రాసెసింగ్ చేసే యూనిట్‌ను ప్రారంభించారు. దీనికోసం ప్రత్యేకంగా జిబ్ క్రేన్‌ను సమకూర్చారు. ఇది తుక్కు తరలింపు, ప్యాకింగ్‌లో ఉపయోగపడుతుందని నేవీ వర్గాలు తెలిపాయి.

దాడి గ్రాండ్‌లో అగ్ని ప్రమాదం

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): డాబాగార్డెన్స్‌లోని దాడి ఎల్ జే గ్రాండ్ హోటల్‌లో బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత అగ్నిప్రమాదం జరిగింది. విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్ కారణంగా సెల్లార్‌లోని రిసెప్షన్ గది లో కంప్యూటర్లు దగ్ధమయ్యాయి. సకాలంలో అగ్నిమాపకశాఖ అధికారులు మంటలను ఆర్పివేయడంతో పెనుప్రమాదం తప్పింది. టూటౌన్ సీఐ బి.తిరుమలరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దాడి ఎల్‌జే గ్రాండ్‌హోటల్ సెల్లార్‌లో రిసెప్షన్‌తో పాటు జనరేటర్, లి ఫ్ట్ గది ఉన్నాయి. గ్రౌండ్‌ఫ్లోర్‌లో హోండా షో రూం ఉంది. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పొగలు వస్తున్నాయని కంట్రోల్‌రూమ్‌కు సమాచారం అందడంతో అగ్నిమాపకశాఖ అధికారులను అప్రమత్తం చేశారు. వా రు నిమిషాల్లో అక్కడికి చేరుకుని మంటలను ఆర్పేశారు. గదుల్లో బసచేసివారిని బయటకు పంపేశారు. విద్యుదాఘాతం కారణంగానే మంటలు రేగాయన్నారు. టూటౌన్ పోలీసులు కేసు నమోదుచేశారు.

నైట్‌ఫుడ్ కోర్ట్‌పై తగిన నిర్ణయం తీసుకోండి

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): పాతజైలురోడ్డులోని నైట్ ఫుడ్ కోర్టుని తొలగించడం లేదా క్రమబద్ధీకరించేందుకు నిర్ణయం తీసుకోవాలని జీవీఎంసీ అధికారులను రాష్ట్ర పురపాలకశాఖ డిప్యూటీ కార్యదర్శి కె.ఈశ్వరి ఆదేశించారు. దీనికి జీవీఎంసీ అనుమతి లేదని, ఆదాయం సమకూరడం లేదు కాబట్టి, ఫుడ్‌కోర్ట్‌ను తొలగించడం లేదా క్రమబద్ధీకరించడం ద్వారా ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని జనసేన కార్పొరేటర్ పీతలమూర్తియాదవ్ పరపాలకశాఖ అధికారులకు గతనెల 31న ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించి ఆదేశాలు వెలువడ్డాయి.

ప్లాస్టిక్ వినియోగంతో అనర్థం



దుకాణాల వద్ద వినియోగదారులు, వర్తకులతో మాట్లాడుతున్న జెడ్సీ బి.రాము

మురళీనగర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): మానవాళికి, పర్యావరణానికి చేటుచేస్తున్న ప్లాస్టిక్ వినియోగాన్ని క్రమంగా తగ్గించుకుని. దాని ఉనికి లేకుండా చూడాలని జోన్ -5 జెడ్సీ బి.రాము సూచించారు. గురువారం ఆయన మాధవధార హైస్కూలు రోడ్డు, మురళీనగర్ ప్రాంతాల్లో పర్యటించి వర్తకులతోనూ, ప్లాస్టిక్ సంచుల్లో వస్తువుల్ని తీసుకు వెళ్తున్న ప్రజలతో మాట్లాడారు. అమ్మకందారులతోపాటు కొనుగోలుదారులకు కూడా ప్లాస్టిక్ నియంత్రణపై బాధ్యత ఉన్న విషయాన్ని గ్రహించాలని హితవు పలికారు. గుడ్డ సంచుల్ని తమ వెంట తీసుకుని వచ్చేలా ప్రతి వినియోగదారునికీ చెప్పాలని వ్యాపారులకు సూచించారు. సముద్ర జలాలు కూడా ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలుషితమవుతున్న విషయాన్ని విద్యావంతులైన యువత, మహిళలు గుర్తించాలని కోరారు. జ్ఞానాపురం జోన్-5 ఏఎంహెచ్ఓ సునీల్, టీడీపీ 50వవార్డు నాయకుడు వరప్రసాద్, స్థానిక సచివాలయ సిబ్బంది, శానిటేషన్ వర్కర్లు ఉన్నారు.

ప్రజా పంపిణీ సేవలు మెరుగుపరచాలి: జేసీ

మహారాణిపేట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందిస్తున్న సేవలను మరింత మెరుగుపరచాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో వివిధ అంశాలపై అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ఉచిత గ్యాస్, రేషన్ బియ్యం పంపిణీ సమయంలో తూనికలు, కొలతలు, ఇతర ప్రమాణాలు పాటించే క్రమంలో జాగ్రత్త వహించాలని సూచించారు. ఎక్కడా ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా సేవలు అందేలా చూడాలని ఆదేశించారు. రేషన్ అక్రమ రవాణా జరగకుండా పకడ్బందీగా తనిఖీ చేయాలన్నారు. గ్యాస్ సిలిండర్లను ఇళ్లకు అందించే సమయంలో డెలివరీ బాయ్స్ అదనపు వసూళ్లు చేయకుండా కట్టడి చేయాలన్నారు. ఈ సమావేశంలో అధికారులు కల్యాణి, శ్రీ లత, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలికను చేరదీసిన పోలీసులు



చిన్నారికి టిఫిన్ తినిపిస్తున్న మహిళా పోలీస్

మహారాణిపేట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): సముద్ర స్నానానికి తల్లిదండ్రులతో వచ్చి తప్పిపోయిన మూడేళ్ల బాలికను మహారాణిపేట పోలీసులు క్షేమంగా వారికి అప్పగించారు. కంచరపాలెం ప్రాంతానికి చెందిన తనుశ్రీ (3)ని తల్లిదండ్రులు గురువారం ఉదయం సముద్ర స్నానానికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో ఆ బాలిక తప్పిపోయింది. మహారాణిపేట పోలీసులు ఆ బాలికను చేరదీశారు. పెద్దసంఖ్యలో జనం సముద్రతీరానికి రావడంతో ఎవరి పాపనో తెలియక పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఆ బాలిక ఏడుస్తూ ఉండటంతో స్టేషన్‌లో మహిళా పోలీసులు లాలించి, బిస్కెట్లు, టిఫిన్ తినిపించారు. ఈలోగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు తల్లిదండ్రులు రాగా, అక్కడ తమ కుమార్తె కనిపించడంతో దగ్గరకు తీసుకొని పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

విశాఖ-షాలిమార్ మధ్య మార్చి 11 నుంచి ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): విశాఖ-షాలిమార్ మధ్య ప్రత్యేక రైళ్లను ప్రవేశ పెడుతున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. 08508 నంబరు గల రైలు మార్చి 11 నుంచి ఏప్రిల్ 29 వరకు ప్రతి మంగళ వారం ఉదయం 11.20 గంటలకు విశాఖలో బయలుదేరి మరుసటి రోజు వేకువన 3 గంటలకు షాలిమార్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 08507 నంబరు గల రైలు మార్చి 12 నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రతి బుధవారం ఉదయం 5 గంటలకు షాలిమార్‌లో బయలుదేరి అదేరోజు రాత్రి 8.50 గంటలకు విశాఖ చేరుతుంది. ఈ సర్వీసులు సింహాచలం, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం రోడ్డు, పలాస, బ్రహ్మపూర్, బలుగావ్, ఖుర్దారోడ్డు, భువనేశ్వర్, కటక్, జైపూర్-కోయిన్హాహర్ రోడ్డు, బద్రక్, బాలసోర్, ఖరగ్‌పూర్, సంత్రాగచ్చి మీదుగా రాకపోకలు సాగిస్తాయన్నారు.

శివరాత్రి పండుగ రోజున నీళ్లు లేవు!

జగదాంబ కూడలి, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ నీటిసరఫరా విభాగం నిర్వాకంతో మహాశివరాత్రి పర్వదినం రోజున కుళాయి నీరందక జగదాంబ నుంచి టర్నర్ టౌల్ట్రీ వరకు జనం అల్లాడిపోయారు. పూర్ణా మార్కెట్, టౌన్ కొత్తరోడ్డు, కురుపాం మార్కెట్, పాత పోస్టాఫీసు ఏరియాల్లో సరఫరా సమయం తగ్గించడంతో సమస్యలు వచ్చాయి.

త్వరలోనే వైజాగ్ క్రూయిజర్

... 5వ పేజీ తరువాయి

వస్తున్నారు. ఏపీటీడీసీతో కలిసి జాయింట్ వెంచర్ కింద 'వైజాగ్ క్రూయిజర్' పేరుతో దీనిని నడపాలని విశాఖపట్నం పోర్టు యాజమాన్యానికి అనుమతుల కోసం దరఖాస్తు చేశారు. అది పోర్టు అధికారుల పరిశీలనలో ఉంది.

అన్ని వర్గాలకు అందుబాటులో

వైజాగ్ క్రూయిజర్‌ని అన్ని వర్గాలకు అందుబాటులో ఉంచాలని భావిస్తున్నాము. పుట్టినరోజు వేడుకలు, ఫ్రెండ్స్ పార్టీలు, పెళ్లిరోజు వేడుకలు చేసుకోవడానికి డెక్ పార్టీలు ఏర్పాటుచేస్తాము. అలాగే ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం విడివిడిగా ప్యాకేజీలు పెట్టి బృందాలుగా సముద్రంలోకి తీసుకువెళతాం. క్రూయిజర్‌లోనే ఉదయం టిఫిన్లు, మధ్యాహ్నం భోజనం, రాత్రి డిన్నర్ ఏర్పాట్లు ఉంటాయి. ఏ ప్యాకేజీ కావాలంటే అది ఎంచుకోవచ్చు. అనుమతులు రాగానే ప్యాకేజీల వివరాలు ప్రకటిస్తాం.

-సురేందర్‌సింగ్, గిల్ మెరైన్స్ యజమాని

నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

... 5వ పేజీ తరువాయి

12 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఏ జోన్ పరిధిలోని విద్యార్థులకు ఆ జోన్‌లోనే సెంటర్ ఇచ్చి దూరభారాన్ని తగ్గించారు.

సీసీ కెమెరాలు, స్క్వాడ్‌ల పర్యవేక్షణలో..

జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన 87 పరీక్షా కేంద్రాల్లోని 1,400 గదుల్లో సీసీ కెమెరాలు అమర్చారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ సీసీ కెమెరాల లైవ్ స్ట్రీమింగ్ ఉంటుంది. అంతేకాకుండా నాలుగు ఫ్లైయింగ్ స్క్వాడ్లు, 9 సిట్టింగ్ స్క్వాడ్లు, ఆర్ఐవో, డీవీఈవో బృందాలు పరీక్షలను పర్యవేక్షిస్తాయి. పరీక్షాహాలులోకి ఇన్విజిలేటర్లు, విద్యార్థులు ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకువెళితే క్రిమినల్ చర్యలు తీసుకుంటారు. పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించారు.

15 స్టోరేజీ పాయింట్లు...

పరీక్షలకు సంబంధించి మూడు సెట్‌ల ప్రశ్నపత్రాలను స్టోరేజ్ పాయింట్లుగా నిర్ణయించిన 15 పోలీస్ స్టేషన్లకు ఇప్పటికే తరలించారు. పరీక్ష రోజున ఇంటర్‌బోర్డు డ్రా తీసి ఏ నంబర్ సెట్ అనేది జిల్లా బోర్డు అధికారులకు తెలియజేస్తుంది. చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులు ఉదయం 8.30 గంటలకు స్టేషన్ల నుంచి డ్రాలో వచ్చిన సెట్‌ను తీసుకుని సెంటర్లకు వెళ్లాలి. 8.45 గంటలకు సెట్ ఓపెన్ చేసి 8.55 గంటలకుకు ప్రశ్నపత్రాలను విద్యార్థులకు అందజేయాలి.

విద్యార్థులు అరగంట ముందే చేరుకోవాలి..



జిల్లాలోని 87 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాం. విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవడం మంచిది. కేంద్రాల్లో సిబ్బంది, విద్యార్థులు డిజిటల్ పరికరాలు, ఫోన్లు తీసుకుని వెళ్లడానికి అనుమతి లేదు. ఎవరి వద్ద అయినా నిషేధిత పరికరాలు లభ్యమైతే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం. మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా సీసీ కెమెరాలు, స్క్వాడ్లు ఏర్పాటు చేశాం.

- ఆర్ఐవో మురళీధర్

వైసీపీ జిల్లా అధ్యక్షుని మార్పు?

... 5వ పేజీ తరువాయి

వర్గాలు పేర్కొంటున్నాయి. వైసీపీ జిల్లా అధ్యక్షుడుగా ప్రస్తుతం మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కొనసాగుతున్నారు. అమర్‌నాథ్‌ను అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గ సమన్వయకర్తగా అధిష్ఠానం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమర్‌నాథ్ స్థానంలో మరొకరికి పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని అధిష్ఠానం నిర్ణయించినట్టు తెలిసింది. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయ్‌కుమార్, వాసుపల్లి గణేష్‌కుమార్, మళ్ల విజయప్రసాద్ పేర్లను పరిశీలించినట్టు సమాచారం. మళ్ల విజయప్రసాద్ వ్యాపార నిమిత్తం ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్నారని, అక్కడి నుంచి వచ్చి వెళుతున్నందున పార్టీ అధ్యక్ష బాధ్యతలను ఆయనకు ఇవ్వడం సముచితం కాదని జిల్లాకు చెందిన నేతలు కొందరు పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డికి చెప్పడంతో మిగిలిన ఇద్దరి పేర్లను పరిశీలనలోకి తీసుకున్నట్టు చెబుతున్నారు. తైనాల గతంలో పార్టీ జిల్లా అధ్యక్షుడిగా, పార్లమెంట్ పరిశీలకుడిగా పనిచేశారు. వీరిద్దరిలో అధ్యక్ష బాధ్యతలు ఎవరికి అప్పగించాలనే దానిపై క్యాడర్ నుంచి అభిప్రాయాలు సేకరించాల్సిందిగా ఉత్తరాంధ్ర సమన్వయకర్త కురసాల కన్నబాబును అధిష్ఠానం ఆదేశించిందని, ఆయన వచ్చేనెల ఒకటిన (శనివారం) నగరానికి వస్తారని చెబుతున్నారు. ఈ సమావేశానికి హాజరుకావాలని ఇప్పటికే పార్టీకి చెందిన కార్పొరేటర్లు, ఇతర నేతలకు సమాచారం అందింది.

విశాఖ జిల్లాలో 87.57%

... 5వ పేజీ తరువాయి

421కి 371 మంది (88.12 శాతం) ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలోని 13 పోలింగ్ కేంద్రాల్లో గురువారం ఉదయం ఎనిమిది గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. మొదటి గంట కొంత మందకొడిగా సాగింది. తొమ్మిది గంటల తరువాత పుంజుకుంది. ఉదయం పది గంటలకు 21.7 శాతం, మధ్యాహ్నం 12 గంటలకు 44.04 శాతం, రెండు గంటలకు 79.54 శాతం, సాయంత్రం నాలుగు గంటలకు 87.57 శాతం పోలింగ్ జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద విస్తృత బందోబస్తు ఏర్పాటుచేశారు. 144 సెక్షన్ అమలుచేశారు. పోటీలో ఉన్న అభ్యర్థుల పక్షాన మద్దతుదారులు హెల్ప్‌డెస్కులు ఏర్పాటుచేసి ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువర్మకు మద్దతుగా టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు హెల్ప్‌డెస్కులలో సాయంత్రం వరకూ ఉన్నారు.

జిల్లా పరిశీలకుని పర్యటన

ఏయూ ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ రైల్వేన్యూకాలనీలో కేవీఎం బాలికల పాఠశాలలో కేంద్రాన్ని తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేశారు. కాగా కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి కలెక్టర్ ఆరు జిల్లాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు.

ఒమిక్స్ (పల్సస్)లో ఏబీఆర్‌వై దుర్వినియోగం

... 5వ పేజీ తరువాయి

హెచ్ఆర్ విభాగం చేసిందని, ఒకటి కంటే ఎక్కువ గ్రీవెన్స్ ఐడీలు ఉంటే ఖాతా పనిచేయదని అధికారులు చెప్పడంతో ఉద్యోగులు కంగుతిన్నారు. ఇప్పుడు ఎక్కడకు వెళ్లినా తమకు ఈపీఎఫ్ కట్టుకునే అవకాశం లేకుండా పోయిందని వాపోతున్నారు.

28న పరిష్కరిస్తామని హామీ

ఉద్యోగుల సమస్యలన్నింటినీ ఫిబ్రవరి 28న పరిష్కరిస్తామని ఉద్యోగులకు హెచ్ఆర్ విభాగం ద్వారా పల్సస్ యాజమాన్యం తెలియజేసింది. పెండింగ్ జీతాలతో పాటు ఈపీఎఫ్ ఖాతాల సమస్య కూడా పరిష్కరిస్తామని వెల్లడించింది. ఈ సంస్థను నిర్వహిస్తున్న 'పల్సస్ సీఈఓ గేదెల శ్రీనుబాబు' ఈపీఎఫ్ ఖాతాల స్తంభనలో తమ తప్పు లేదని చెప్పడం గమనార్హం.

ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు



రైల్వే న్యూకాలనీలో పోలింగ్ కేంద్రం వద్ద ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తదితరులు

అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం రైల్వే న్యూకాలనీలో ప్రశాంతంగా జరిగాయి. కేఎన్ఎం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 116వ పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది. ఇక్కడ 504 ఓట్లలో 408 పోలయ్యాయి. పాకలపాటి రఘువర్మ తరపున టీడీపీ, జనసేన, గాదె శ్రీనివాసుల నాయుడుకు మద్దతుగా బీజేపీ నాయకులు, పీడీఎఫ్ మద్దతుతో బరిలో ఉన్న కోరెడ్ల విజయ తరపున సీపీఎం నాయకులు శిబిరాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాన్ని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, ఏసీపీ లక్ష్మణమూర్తి, తహసీల్దార్‌లు పరిశీలించారు. దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, టీడీపీ ఇన్‌చార్జ్ సీతంరాజు సుధాకర్, వెల్లంకి భరత్, పొలమరశెట్టి శ్రీనివాస్, అకిరెడ్డి జగదీష్, బొడ్డేటి మోహన్, కొయిలాడ వెంకటేశ్ తదితరులు సందర్శించారు.

కంచరపాలెం: కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల్లో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ఇక్కడ ఏర్పాటు చేసిన 117వ పోలింగ్ స్టేషన్ వద్దకు మాధవధార, ఎన్ఏడీ, మురళీనగర్,జ్ఞానాపురం, తాటిచెట్లపాలెం తదితర ప్రాంతాల నుంచి ఉపాధ్యాయులు హాజరై తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 421 ఓట్లలో 371 పోలయ్యాయి. అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.

రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అక్కయ్యపాలెం, ఫిబ్రవరి (ఆంధ్రజ్యోతి): శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ బి.సింహాచలం నాయుడు తెలిపారు. తాటిచెట్లపాలెం, రెడ్డితాటిచెట్లపాలెం, రైల్వే న్యూకాలనీ, శివాలయం, రామాలయం వీధులు, వేంకటేశ్వర కాలనీ, ఎనభై అడుగుల రోడ్డు, పట్నాయక్ వీధి, పరదేశమ్మ ఆలయం, సంతోషిమాత ఆలయాల వీధుల్లో కరెంట్ సరఫరా ఉండదన్నారు. అందుకోసం వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం



సమావేశంలో మాట్లాడుతున్న నగర మేయర్ హరి వెంకటకుమారి, చిత్రంలో ఇతర ప్రముఖులు

సీతంపేట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ప్రపంచ స్వచ్ఛంద సంస్థల వేడుకలను వైజాగ్ ఎన్‌జీఓ ఫోరమ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ నగరంలో స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమన్నారు. కోవిడ్ సమయంలోనూ, ప్లాస్టిక్ నిర్మూలన, మొక్కలు నాటడం, పేదరిక నిర్మూలన కార్యక్రమాల్లో జీవీఎంసీతో కలిసి స్వచ్ఛంద సంస్థలు పనిచేయడం అభినందనీయమన్నారు. నాగార్జున యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య బాల మోహన్‌దాస్, నరవ ప్రకాశరావు, ఇతర అతిథులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశాలక్షి, డేవిడ్ రాజు, ప్రజ్ఞాన కుమార్, వాసు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

విజయనగరంలో డీఆర్ఎం తనిఖీలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): విజయనగరం స్టేషన్‌లో డీఆర్ఎం లలిత్ బొహ్రా గురువారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఒకటో ప్లాట్‌ఫామ్‌లోని విశ్రాంతి గదులు, పరిశుభ్రత, ప్రయాణికులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, భద్రత చర్యలను పరిశీలించారు. క్యాటరింగ్ స్టాల్స్, కాలిబాట పైవంతెన, టికెట్ బుకింగ్ కార్యాలయం, స్టేషన్ ఆవరణను పరిశీలించి అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఏడీఆర్ఎం మనోజ్‌కుమార్ సాహు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విజయనగరం మీదుగా ఒకవైపు ప్రత్యేక రైళ్లు

ప్రయాణికుల సౌకర్యార్థం విజయనగరం మీదుగా దనపూర్ నుంచి చర్లపల్లికి ఒకవైపు ప్రత్యేక రైళ్లు ప్రవేశపెట్టామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. 07754 నంబరుతో దనపూర్‌లో గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు బయలుదేరిన రైలు శుక్రవారం సాయంత్రం 6.15 గంటలకు విజయనగరం, శనివారం ఉదయం 8.15 గంటలకు చర్లపల్లి చేరుతుందన్నారు. అలాగే 03299 నంబరు గల మరో ప్రత్యేక రైలు శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు దనపూర్‌లో బయలుదేరి శనివారం సాయంత్రం 6.15 గంటలకు విజయనగరం, ఆదివారం ఉదయం 8.15 గంటలకు చర్లపల్లి చేరుతుందన్నారు.

బోసిపోయిన రైతుబజార్



సీతమ్మధార రైతుబజార్‌లో ఖాళీగా ఉన్న రైతులు, స్టాల్స్.

సీతమ్మధార, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): నిత్యం రద్దీగా కనిపించే సీతమ్మధార రైతుబజార్ గురువారం కొనుగోలుదారులు రాకపోవడంతో బోసిపోయింది. సీతమ్మధార, పీఅండ్‌టీ కాలనీ, మద్దిలపాలెం, కెఆర్ఎం కాలనీ, నక్కవానిపాలెం, టీపీటీ కాలనీ, సీతంపేట తదితర ప్రాంతాల నుంచి రోజూ పెద్ద సంఖ్యలో ఈ బజార్‌కు కూరగాయల కొనుగోలుకు వస్తుంటారు. ఇక్కడ సుమారు 153 స్టాల్స్ ఉన్నాయి. శని, ఆదివారాల్లో కొనుగోలుదారులతో కిక్కిరిసి ఉంటుంది. బుధవారం శివరాత్రి సందర్భంగా జాగరణ చేయడంతో రైతులు, కొనుగోలుదారుల రాక తగ్గింది. తెచ్చిన కూరగాయల్లో కొన్ని అమ్ముకోగలిగారు. సాయంత్రం బజార్‌కి వచ్చిన రైతుల వద్ద కూడా అమ్మకాలు మందకొడిగానే సాగాయి.

సీపీఐ నేత మృతికి సంతాపం

జ్ఞానాపురం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత ఫిష్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి, కేరళలోని ఎర్నాకులం జిల్లా సీపీఐ కార్యదర్శి పి.రాజు(73) అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. ఆయన మృతి సీపీఐకి తీరని లోటని సీపీఐ రాష్ట్ర సహాయకార్యదర్శి జె.వి. సత్యనారాయణమూర్తి, ఆంధ్రప్రదేశ్ మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నెయ్యల నాగభూషణరావులు సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రంజాన్ మాసం పవిత్రమైనది

మహారాణిపేట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మికంగా రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని ఎన్టీఆర్ వైద్యసేవ చైర్మన్ సీతంరాజు సుధాకర్ అన్నారు. గురువారం మహారాణిపేటలోని మక్కా మసీదు సమీపంలో ముస్లింల రంజాన్ ఉపవాస దీక్ష అనంతరం స్వీకరించే హలీమ్ సెంటరును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఏటా ఇక్కడ హలీం సెంటర్‌ను నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, మైనారిటీ నాయకులు ఐ.ఎం.ఫరూక్, అబ్దుల్ లతీఫ్, మున్నీర్ ఖాన్, బత్తిన నవీన్, జఫ్రుల్లా, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

మందుల కోసం వచ్చి ఊపిరి వదిలిన వ్యక్తి

మహారాణిపేట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): మెడికల్ షాపు వద్దకు ఓ వ్యక్తి ఆయాస పడుతూ వచ్చి మందులు అడుగుతూ కుప్పకూలిపోయాడు. అతనిని ఆసుపత్రికి తరలించేందుకు 108 వాహనానికి ఫోన్ చేయగా, వారు ఆలస్యంగా స్పందించటంతో ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. విజయనగరం జిల్లా మెరకముడిదాం మండలం బుదరాయవలసకు చెందిన వాసిరెడ్డి రమణ (60) గురువారం మధ్యాహ్నం అల్లిపురంలోని నీలమ్మ వేపచెట్టు ప్రాంతంలోని ఒక మెడికల్ షాపు వద్దకు వచ్చాడు. తనకు ఆయాసంగా ఉందని, మందులు కావాలని అడిగాడు. అడుగుతుండగానే అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. అక్కడ మెడికల్ షాపు యజమాని వెంటనే 108 సిబ్బందికి ఫోన్ చేశారు. వారు కొంత ఆలస్యంగా అక్కడికి చేరుకున్నారు. వారు వచ్చి ఆ వ్యక్తిని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. పోలీసులకు ఈ విషయం తెలియడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని ఆ వ్యక్తి వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు వచ్చేవరకు ఆ వ్యక్తి మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీకి తరలించారు.

మంచంపై నుంచి కిందపడి వ్యక్తి మృతి

మహారాణిపేట. ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): మంచంపై నుంచి పడి ఓ వ్యక్తి మృతి చెందాడు, గొల్లలపాలెం బంగారమ్మ మెట్ట ప్రాంతంలో నివాసం ఉంటున్న యనమల శ్రీనివాస్ (50) భార్యతో విభేదాల కారణంగా ఒంటరిగా ఉంటున్నాడు. ఇతనికి మద్యం అలవాటు ఉంది. మూడు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు రావటంలేదు. అనుమానం వచ్చిన చుట్టుపక్కలవారు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు తలుపులు విరగ్గొట్టి లోపలకు వెళ్లగా శ్రీనివాస్ మంచం కింద పడి మృతి చెంది ఉన్నాడు. అనారోగ్య కారణంగా మృతి చెంది ఉంటాడని పోలీసులు అనుమానిస్తూ అతడి కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలియపరిచారు.



ప్రేమసమాజం కౌంటింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు స్లిప్పులు అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



మల్కాపురంలో ఓటింగ్ తీరు పరిశీలిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చి



ఏయూ హైస్కూలులో ఓటు హక్కు వినియోగించుకున్న మహిళా ఉపాధ్యాయులు

ఓటుకు పోటెత్తిన టీచర్లు

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు టీచర్లు పోటెత్తారు. జిల్లాలో మొత్తం 13 కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ నుంచి కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్ పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. భీమిలి, మల్కాపురంలో కేంద్రాలను నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి పరిశీలించారు. నడుపూరు హైస్కూల్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పరిశీలించగా, ఏయూ వద్ద దక్షిణ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ ఓటరు స్లిప్పులను పంపిణీ చేశారు. - విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి



ఏయూ హైస్కూలు పోలింగ్ కేంద్రంలో ఎన్నిక తీరును పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ చిరంజీవిరావు



ఉపాధ్యాయురాలికి సహకరిస్తున్న మహిళా పోలీసు




ఏయూ హైస్కూలు పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ తీరును పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు ఎంఎం నాయక్, కలెక్టర్ హరేంధిరప్రసాద్

తీరం... జన సంద్రం

» శివరాత్రి పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు
» తరలివచ్చిన జనం
» కిక్కిరిసిపోయిన బీచ్ రోడ్డు

శివరాత్రి జాగారం అనంతరం సముద్ర స్నానాలు ఆచరించేందుకు భక్తులు తీరానికి వెల్లువలా తరలివచ్చారు. నగరంలోని ఆర్‌కే బీచ్, రుషికొండ, అప్పికొండ తీర ప్రాంతాలు జన సంద్రాన్ని తలపించాయి. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. గజ ఈతగాళ్లతో రక్షణ కల్పించారు. భీమిలి తీరాన్ని సీపీ శంఖ బ్రత బాగ్చి పరిశీలించి, సిబ్బందికి సూచనలిచ్చారు.

- విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి



జన సంద్రాన్ని తలపిస్తున్న ఆర్‌కే బీచ్



భీమిలి తీరంలో భక్తుల పుణ్యస్నానాలు



కుటుంబ సభ్యులతో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు



ఆర్‌కే బీచ్‌లో ఇసుకతో శివలింగం తయారుచేసిన దృశ్యం



తీరంలో పూజలు చేస్తున్న మహిళలు

పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నిక

83 శాతం పోలింగ్ | **4:12 గంటల తరువాత వచ్చిన ఉపాధ్యాయురాలిని వెనక్కిపంపిన సిబ్బంది**

సిరిపురం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం ప్రశాంత వాతావరణంలోని జరిగాయి. ఆంధ్రయూనివర్సిటీ ప్రాథమిక పాఠశాలలో 114 నెంబర్ రూమ్ 4వ పోలింగ్ కేంద్రంలో ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. 8 నుంచి 10 గంటల మధ్య ఉపాధ్యాయులు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తదుపరి 10 నుంచి 12 మధ్యలోని ఓటింగ్ కాస్త నెమ్మదించింది. మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల మధ్యలో ఉపాధ్యాయులు కాస్త ఎక్కువగా వచ్చి ఓటు వేశారు. మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల మధ్యలోని ఓటింగ్ శాతం మరింతగా పెరిగింది.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి రిటర్నింట్ అధికారి, జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలోని ఏయూలోని 114 నెంబర్ పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నిక పోలింగ్ సజావుగా సాగుతోందన్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. బరిలో పది మంది అభ్యర్థులు ఉన్నారన్నారు. మొత్తం 123 పోలింగ్ కేంద్రాల్లోని 22,493 ఓట్లు ఓటు హక్కు వినియోగించుకునే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సుమారు 80 నుంచి 90 శాతంపైగా ఓటింగ్ నమోదయ్యే అవకాశం ఉందన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఏమీ లేవని తెలిపారు. ఆయనతో ఎన్నికల పరిశీలకులు ఎం.ఎం.నాయక్ ఉన్నారు.



ఓటు వేసేందుకు క్యూలో నిల్చున ఉపాధ్యాయులు

ప్ల కార్డుల ప్రదర్శన

ఏయూలోని 114 నెంబర్ పోలింగ్ కేంద్రానికి బయట కూటమి బలపర్చిన అభ్యర్థి, పీడీఎఫ్ అభ్యర్థి ఓటు వేయాలంటూ ప్లకార్డులు, సీరియల్ గుర్తుతో సంబంధిత నాయకులు బూత్‌ల ద్వారా అవగాహన కల్పించారు.

పోలింగ్ కేంద్రానికి ఎమ్మెల్సీ చిరంజీవిరావు

ఏయూలోని 114 నెంబర్ పోలింగ్ కేంద్రానికి దగ్గర బూత్ వద్దకు ఎమ్మెల్సీ చిరంజీవిరావు వచ్చారు. కాసేపు ఉండి అక్కడపరిస్థితులను కూటమి నాయకులు బైరెడ్డి పోతన్నరెడ్డి, చోడే పట్టాభిలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉపాధ్యాయులతో మాట్లాడారు.

వెనక్కి పంపేసిన పోలింగ్ సిబ్బంది

పోలింగ్ సమయం పూర్తి కావడంతో వచ్చిన ఉపాధ్యాయురాలిని పోలింగ్ సిబ్బంద ఓటు వేయకుండానే వెనక్కి పంపేశారు .సమయం అయిపోయిన తర్వాత ఆమె రావడంతో అధికారులు లోపలకు అనుమతించలేదు . సాయంత్రం 4.12 గంటల వచ్చిన ఆమె సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ సమయం ఉంటుందని అనుకున్నానని చెప్పడం గమనార్హం. ఇదిలావుండగా 3.50 నుంచి మైక్ ద్వారా తహశీల్దార్ ఇంకా ఎవరైనా ఓటు వేసేందుకు ఉన్నారా...అని సమాచారం సైతం అందజేశారు.

మొత్తం పోలింగ్ బూత్‌లోని 747 మంది ఓటర్లు ఉండగా అందులోని పురుష ఉపాధ్యాయులు 351 మంది , మహిళా ఉపాధ్యాయులు 396 మంది ఉన్నారు.అయితే పురుష ఉపాధ్యాయులు 293 ఓట్లు వేయగా, మహిళా ఉపాధ్యాయులు 327 మంది ఓట్లు వేశారు.మొత్తం కలిపి 620 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.మొత్తంగా 83 శాతంగా ఈ బూత్‌లోని పోలింగ్ ప్రక్రియ జరిగింది.

4 గంటల తరువాత వచ్చిన ఉపాధ్యాయురాలిని

సినిమా గైడ్

● **శబ్దం :** సంగం, శారద, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ- 2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక),
● **మజాకా :** శ్రీ వెంకటేశ్వర-1, రమాదేవి, శ్రీరామా, గోకుల్, కామేశ్వరి, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), లిఖిత (శ్రీహరిపురం),
● **డ్రాగన్ :** జగదాంబ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి),
● **తండేల్ :** శ్రీవెంకటేశ్వర, శ్రీలీలామహల్, నరసింహ (గోపాలపట్నం), అరుణ (పెదగంట్యాడ)
● **సంక్రాంతికి వస్తున్నాం :** మెలోడి, జగదాంబ, కాంతి, శ్రీనరసింహ (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), తాతా, రాములమ్మ (తగరపువలస)
● **డాకు మహారాజ్ :** శరత్, మోహిని కాంప్లెక్స్, శ్రీకన్య హెవెన్ (గాజువాక), గణేష్, సప్తగిరి (తగరపువలస)
● **గేమ్ ఛేంజర్ :** మెలోడి, సంగం, కామేశ్వరి, కన్య కాంప్లెక్స్, మోహిని కాంప్లెక్స్ (గాజువాక), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-2 (పెందుర్తి) రాములమ్మ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 33, టమాటా 14, వంకాయలు (తెలుపు)20, వంకాయలు (నలుపు) 15, బెండకాయలు 42, పచ్చిమిర్చి 26, కాకరకాయలు 36, బీరకాయలు 60, ఆనపకాయ 16, కాలీఫ్లవర్ 14, క్యాబేజి 12, క్యారెట్ 28 దొండకాయలు 32, బంగాళ దుంపలు 14, అరటికాయ (పె)6, మునక్కాడలు (కిలో) 62, అల్లం (పాతది)52, బరబాటి 30, ముల్లంగి 20, నిమ్మకాయలు (కిలో) 65, బద్ధచిక్కుడు 26, దోస కాయలు 24, వెల్లుల్లి (పెద్దవి) 100, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 32, కీరదోస 26, కాప్సికమ్ 38, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 38 చిలగడదుంపలు 40, కంద 64, దేముడు చిక్కుడు 40, గోరు చిక్కుడు 36, కూర పెండలం 26, బ్రకోలి 55 , నూల్‌కోల్ 30, పనసపొట్టు 200, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 15, పుదీన (కట్ట) 4, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 80, బూడిద గుమ్మడితకాయ 30, క్రపెండలం 22, మామిడి అల్లం 46, బొప్పాయి 42, జామకాయలు (కిలో) 60.

కోడిగుడ్లు (నెక్)
(వంద - రూ.లలో)

విశాఖపట్నం	482
విజయనగరం	486
శ్రీకాకుళం	486

చికెన్ ధరలు
బ్యాగ్

రైతు ధర	71
లైవ్ ధర	91
విత్ స్కిన్	152
స్కిన్‌లెస్	162

భక్తజన సంద్రం



ఆర్కే బీచ్‌లో పుణ్యస్నానాలు చేస్తున్న భక్తులు

బీచ్ రోడ్డు, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : విశాఖలో శివరాత్రి జాగరణ ఉత్సవాల ఘనంగా జరిగాయి. ప్రధానంగా ఆర్కే బీచ్‌కు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. రాతంతా జాగారం నిర్వహించి ఉదయాన్నే పుణ్యస్నానాలు చేయడానికి తీరానికి ఏరుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి భారీగా భక్తులు తరతలి రావడంతో సముద్రతీరం కిక్కరిసిపోయింది.

పెద్ద ఎత్తున వచ్చిన జన సమూహం రక్షణార్థం ప్రత్యేకంగా సుమారు 160 మంది పోలీసులు గస్తీ నిర్వహించారు. 50 మంది గజ ఈతగాళ్ల సముద్రంలో 50 బోట్లతో బీచ్ లోపల పహారా కాశారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీస్ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. జాయింట్ వీల్‌తో పాటు బారీ లైట్ సెట్టింగ్‌ల మధ్య బీచ్ ప్రాంతమంతా కళకళలాడింది.

నలుగురిని రక్షించిన గజ ఈతగాళ్లు

సముద్ర కెరటాల్లో చిక్కుకున్న నలుగురి ప్రాణాలను గార్డ్స్ రక్షించారు. సముద్రంలో మునిగిపోయే వారిని కాపాడేందుకు నేవీ, మెరైన్ పోలీసు విభాగాలు అధికారులు గజ ఈతగాళ్లకు శిక్షణ అందిస్తారు.

ఆర్కెబీచ్‌లో గురువారం వేకువజాము నుంచి ఎటుచూసినా సందడి కనిపించింది. ఉదయం నుంచి సాయంత్రం వరకూ వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో బీచ్ ప్రాంతం కోలాహలంగా మారింది. పెద్దలు, పిన్నలు అ తేడా లేకుండా అందరూ ఉల్లాసంగా గడిపారు. ఎక్కువగా సముద్రంలో స్నానాలు చేసేందుకు ఆసక్తి చూపారు. తీరంలో పూజలు చేశారు.

హనుమ వినయవిధేయతలు గొప్పవి

ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త చాగంటి కోటేశ్వరరావు

కొమ్మాది, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి) : అప్రతిహస పరాక్రమం, గొప్ప వినయవిధేయతలతో పాటు శత్రువులో ఉన్న మంచిని కూడా కీర్తించగల పక్షపాత రహిత బుద్ధి హనుమంతుడి సొంతమని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కర్త, బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు పేర్కన్నారు. కొమ్మాదిలోని గాయత్రి మహిళా కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న సంపూర్ణ రామాయణ ప్రవచనాల్లో భాగంగా సుందరకాండలోని రావణుడికి హనుమకు మధ్య సంవాదంపై వివరించారు. హమమంతుడి పరాక్రమం బుద్ధి వైభవాల ముందు ఎవరూ సరిపోరని, తనకు బ్రహ్మ వరం ఉన్నప్పటికీ బ్రహ్మాస్త్రానికి హనుమ కట్టుబడి ఉండటం ఆయన భక్తి, వినయాన్ని తెలియజేస్తుందన్నారు. తనను నమ్ముకున్న వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ సీతమ్మ కాపాడుతుందని తెలిపారు. సుగ్రీవుడు చెప్పినట్టుగా సీతమ్మ దర్శనం చేసుకున్న హనుమ రావణాసురుడిని చూసి అతడికి కొన్ని హిత వాక్యలు చెప్పాలని నిర్ణయించుకుని అశోకవనమును భంజించుట, ఎనభైవేల మంది రాక్షసులు, ఎనిమిది మంది మంత్రిసూతులు, అయిదుగురు సేనాగ్రనాయకులను పరిమార్చిన విదంగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అష్టలక్ష్మీ దేవాలయం ధర్మకర్త అన్నంరాజుసత్యనారాయణ, గాయత్రి పరిషత్ కార్యదర్శి ఆచార్య సోమరాజు తదితరులు పాల్గొన్నారు

భక్తులకు ప్రసాదం పంపిణీ



ప్రసాదం అందజేస్తున్న టీడీపీ నేతలు పట్టాభిరామ్, పోతన్న రెడ్డి తదితరులు

పెదవాల్తేరు, ఫిబ్రవరి 27 : (ఆంధ్రజ్యోతి) : మహాశివరాత్రి పర్వదినాన్ని పురష్కరించుకుని సముద్ర స్నానాలకు వచ్చిన భక్తులకు టీడీపీ నేతలు బైరెడ్డి పోతన్నరెడ్డి, కాళ్ళ శంకర్ అధ్వర్యంలో ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బోజుడే వెంకట పట్టాబిరామ్ విచ్చేశారు. అనంతరం భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాళ్ల శంకర్, కంబాపు శివరెడ్డి, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ల్యాబ్ పరికరాలపై ఏయూ అధికారుల ఆరా

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్ర యూనివర్సిటీలోని పార్మా అండ్ ఫుస్టింగ్ ల్యాబ్‌కు మంజూరైన పరికరాలను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమైన వర్సిటీ అధికారుల తీరుపై ఏయూకు ఎందుకంత నిర్లక్ష్యం శీర్షికన బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై వర్సిటీ స్పందించారు.అసలేమి జరిగిందన్న దానిపై రిజిస్ట్రార్ అధికారులను అడిగి తెలుసుకున్నట్టు తెలిసింది. ల్యాబ్ ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేస్తే ఎలా ఉంటుందన్న దానిపై మాట్లాడినట్టు చెబుతున్నారు. కొత్త వీసీ వచ్చిన తరువాత దీనిపై కీలక నిర్ణయాన్ని తీసుకునే అవకాశంఉందని చెబుతున్నారు. ఈలోగా వారంటీ పూర్తయిన పరికరాలపై ఏం చేయాలన్న దానిపై నిపుణుల సలహా తీసుకోనున్నారు. బిల్లులు చెల్లించాల్సి ఉన్న సంస్థకు చెల్లింపులు విషయాన్ని కొత్త వీసీతో చర్చించి నిర్ణయం తీసుకుంటారని చెబుతున్నారు. కోట్లాది రూపాయలు విలువ జేసే పరికరాలు నిర్లక్ష్యంగా వదిలేయడంపై వర్సిటీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇంత నిర్లక్ష్యంగా వ్యవ హరించడమేంటని పలువురు సీనియర్ ప్రొఫెసర్లు ప్రశ్నిస్తున్నారు.

నేడు శోభాయాత్ర

మధురవాడ, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో విశ్వశాంతి కోసం శుక్రవారం పీఎం పాలెం క్రికెట్ స్టేడియం నుంచి అష్టలక్ష్మీ ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించనున్నట్టు సంస్థ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

శివరాత్రి ఆర్టీసీ స్పెషల్స్ ఆదాయం రూ.20 లక్షలు

ద్వారకా బస్‌స్టేషన్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): మహాశివరాత్రి సందర్భంగా నడిపిన ప్రత్యేక సర్వీసుల ద్వారా ఆర్టీసీ విశాఖ రీజియన్‌కు రూ.20లక్షల ఆదాయం సమకూరింది. జిల్లాలోని వివిధ ప్రముఖ ఆలయాలకు రాకపోకలు సాగించే భక్తులకు వీలుగా ఆర్టీసీ బుధవారం 250 బస్సులు నడిపింది.

సాగరతీరాల్లో శివరాత్రి స్నానాలకు వెళ్లే వారికోసం గురువారం 50 బస్సులు ఆపరేట్ చేసింది. మొత్తం 300 ప్రత్యేక సర్వీసులు నడపడం ద్వారా ఈ ఆదాయం వచ్చిందని రీజనల్ మేనేజర్ బి.అప్పలనాయుడు తెలిపారు.

స్క్రాప్ మెటల్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం



స్క్రాప్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న నేవీ అధికారులు

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి) : తూర్పు నౌకాదళం డాక్‌యార్డులో మెటల్ స్క్రాప్ ప్రాసెసింగ్ యూనిట్‌ను గురువారం ప్రారంభించారు. ఇక్కడ యుద్ధనౌకలు, సబ్‌మెరైన్లు, ఇతర అనుబంధ నౌకల నిర్వహణ, మరమ్మతులు భారీ ఎత్తున నిర్వహిస్తున్నారు. వీటి వల్ల వచ్చే కార్బన్ వ్యర్థాలను తగ్గించడానికి, తుక్కు సేకరించి ఒకేచోట ప్రాసెసింగ్ చేసే యూనిట్‌ను ప్రారంభించారు. దీనికోసం ప్రత్యేకంగా జిబ్ క్రేన్‌ను సమకూర్చారు. ఇది తుక్కు తరలింపు, ప్యాకింగ్‌లో ఉపయోగపడుతుందని నేవీ వర్గాలు తెలిపాయి.

దాడి గ్రాండ్‌లో అగ్నిప్రమాదం

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): డాబాగార్డెన్స్‌లోని దాడి ఎల్ జే గ్రాండ్ హోటల్‌లో బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత అగ్నిప్రమాదం జరిగింది. విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్ కారణంగా సెల్లార్‌లోని రిసెప్షన్ గది లో కంప్యూటర్లు దగ్ధమయ్యాయి. సకాలంలో అగ్నిమాపకశాఖ అధికారులు మంటలను ఆర్పివేయడంతో పెనుప్రమాదం తప్పింది. టూటౌన్ సీఐ బి.తిరుమలరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దాడి ఎల్‌జే గ్రాండ్‌హోటల్ సెల్లార్‌లో రిసెప్షన్‌తో పాటు జనరేటర్, లి ఫ్ట్ గది ఉన్నాయి. గ్రౌండ్‌ఫ్లోర్‌లో హోండా షో రూం ఉంది. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పొగలు వస్తున్నాయని కంట్రోల్‌రూమ్‌కు సమాచారం అందడంతో అగ్నిమాపకశాఖ అధికారులను అప్రమత్తం చేశారు. వా రు నిమిషాల్లో అక్కడికి చేరుకుని మంటలను ఆర్పేశారు. గదుల్లో బసచేసివారిని బయటకు పంపేశారు. విద్యుదాఘాతం కారణంగానే మంటలు రేగాయన్నారు. టూటౌన్ పోలీసులు కేసు నమోదుచేశారు.

నైట్‌ఫుడ్ కోర్ట్‌పై తగిన నిర్ణయం తీసుకోండి

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): పాతజైలురోడ్డులోని నైట్ ఫుడ్ కోర్టుని తొలగించడం లేదా క్రమబద్ధీకరించేందుకు నిర్ణయం తీసుకోవాలని జీవీఎంసీ అధికారులను రాష్ట్ర పురపాలకశాఖ డిప్యూటీ కార్యదర్శి కె.ఈశ్వరి ఆదేశించారు. దీనికి జీవీఎంసీ అనుమతి లేదని, ఆదాయం సమకూరడం లేదు కాబట్టి, ఫుడ్‌కోర్ట్‌ను తొలగించడం లేదా క్రమబద్ధీకరించడం ద్వారా ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని జనసేన కార్పొరేటర్ పీతలమూర్తియాదవ్ పరపాలకశాఖ అధికారులకు గతనెల 31న ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించి ఆదేశాలు వెలువడ్డాయి.

దేశ ప్రగతికి యువ వైద్యులు కృషిచేయాలి

» గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలందించాలి
» మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు

బీచ్ రోడ్డు, ఫిబ్రవరి 27, (ఆంధ్రజ్యోతి): దేశ ప్రగతికి యువ వైద్యులు కృషి చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం నిర్వహించిన ఆంధ్ర మెడికల్ కాలేజీ 97వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పక్కా ప్రణాళిక, కఠోర శ్రమతో లక్ష్యం చేరుకుంటారన్నారు. డాక్టర్‌గా పట్టా పొందిన తరువాత యువ వైద్యులు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్య రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించేలా యువత ముందుకు సాగాలనిన్నారు. ఏ దేశానికి వెళ్లినా మాతృభూమిని మర్చిపోకూడదని సంస్కృతి, సంప్రదాయాలకు కట్టుబడి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఇండియన్ సొసైటీ ఆఫ్ ఓటాలజీ మాజీ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్‌కేతఈ అప్పారావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద, వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ వి.మన్మథరావు, డాక్టర్ జి.రాజేంద్రప్రసాద్ వైద్య విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఏఎంసీ గ్యాడ్యుయేషన్ డేలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు జ్ఞాపికను అందిస్తున్న వైద్యులు

ప్లాస్టిక్ వినియోగంతో అనర్థం

మురళీనగర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): మానవాళికి, పర్యావరణానికి చేటుచేస్తున్న ప్లాస్టిక్ వినియోగాన్ని క్రమంగా తగ్గించుకుని. దాని ఉనికి లేకుండా చూడాలని జోన్ -5 జెడ్సీ బి.రాము సూచించారు. గురువారం ఆయన మాధవధార హైస్కూలు రోడ్డు, మురళీనగర్ ప్రాంతాల్లో పర్యటించి వర్తకులతోనూ, ప్లాస్టిక్ సంచుల్లో వస్తువుల్ని తీసుకు వెళ్తున్న ప్రజలతో మాట్లాడారు. అమ్మకందారులతోపాటు కొనుగోలుదారులకు కూడా ప్లాస్టిక్ నియంత్రణపై బాధ్యత ఉన్న విషయాన్ని గ్రహించాలని హితవు పలికారు. గుడ్డ సంచుల్ని తమ వెంట తీసుకుని వచ్చేలా ప్రతి వినియోగదారునికీ చెప్పాలని వ్యాపారులకు సూచించారు. సముద్ర జలాలు కూడా ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలుషితమవుతున్న విషయాన్ని విద్యావంతులైన యువత, మహిళలు గుర్తించాలని కోరారు. జ్ఞానాపురం జోన్-5 ఏఎంహెచ్ఓ సునీల్, టీడీపీ 50వవార్డు నాయకుడు వరప్రసాద్, స్థానిక సచివాలయ సిబ్బంది, శానిటేషన్ వర్కర్లు ఉన్నారు.


దుకాణాల వద్ద వినియోగదారులు, వర్తకులతో మాట్లాడుతున్న జెడ్సీ బి.రాము

ప్రజా పంపిణీ సేవలు మెరుగుపరచాలి: జేసీ

మహారాణిపేట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందిస్తున్న సేవలను మరింత మెరుగుపరచాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో వివిధ అంశాలపై అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. ఉచిత గ్యాస్, రేషన్ బియ్యం పంపిణీ సమయంలో తూనికలు, కొలతలు, ఇతర ప్రమాణాలు పాటించే క్రమంలో జాగ్రత్త వహించాలని సూచించారు. ఎక్కడా ఎలాంటి అవకతవకలు జరగకుండా పారదర్శకంగా సేవలు అందేలా చూడాలని ఆదేశించారు. రేషన్ అక్రమ రవాణా జరగకుండా పకడ్బందీగా తనిఖీ చేయాలన్నారు. గ్యాస్ సిలిండర్లను ఇళ్లకు అందించే సమయంలో డెలివరీ బాయ్స్ అదనపు వసూళ్లు చేయకుండా కట్టడి చేయాలన్నారు. ఈ సమావేశంలో అధికారులు కల్యాణి, శ్రీ లత, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలికను చేరదీసిన పోలీసులు

మహారాణిపేట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): సముద్ర స్నానానికి తల్లిదండ్రులతో వచ్చి తప్పిపోయిన మూడేళ్ల బాలికను మహారాణిపేట పోలీసులు క్షేమంగా వారికి అప్పగించారు. కంచరపాలెం ప్రాంతానికి చెందిన తనుశ్రీ (3)ని తల్లిదండ్రులు గురువారం ఉదయం సముద్ర స్నానానికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో ఆ బాలిక తప్పిపోయింది. మహారాణిపేట పోలీసులు ఆ బాలికను చేరదీశారు. పెద్దసంఖ్యలో జనం సముద్రతీరానికి రావడంతో ఎవరి పాపనో తెలియక పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఆ బాలిక ఏడుస్తూ ఉండటంతో స్టేషన్‌లో మహిళా పోలీసులు లాలించి, బిస్కెట్లు, టిఫిన్ తినిపించారు. ఈలోగా పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు తల్లిదండ్రులు రాగా, అక్కడ తమ కుమార్తె కనిపించడంతో దగ్గరకు తీసుకొని పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.



చిన్నారికి టిఫిన్ తినిపిస్తున్న మహిళా పోలీస్

విశాఖ-షాలిమార్ మధ్య మార్చి 11 నుంచి ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): విశాఖ-షాలిమార్ మధ్య ప్రత్యేక రైళ్లను ప్రవేశపెడుతున్నామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. 08508 నంబరు గల రైలు మార్చి 11 నుంచి ఏప్రిల్ 29 వరకు ప్రతి మంగళవారం ఉదయం 11.20 గంటలకు విశాఖలో బయలుదేరి మరుసటి రోజు వేకువన 3 గంటలకు షాలిమార్ చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 08507 నంబరు గల రైలు మార్చి 12 నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రతి బుధవారం ఉదయం 5 గంటలకు షాలిమార్‌లో బయలుదేరి అదేరోజు రాత్రి 8.50 గంటలకు విశాఖ చేరుతుంది. ఈ సర్వీసులు సింహాచలం, విజయనగరం, చీపురుపల్లి, శ్రీకాకుళం రోడ్డు, పలాస, బ్రహ్మపూర్, బలుగావ్, ఖుర్దారోడ్డు, భువనేశ్వర్, కటక్, జైపూర్-కోయిన్జాహార్ రోడ్డు, బద్రక్, బాలసోర్, ఖరగ్‌పూర్, సంత్రాగచ్చి మీదుగా రాకపోకలు సాగిస్తాయన్నారు.

శివరాత్రి పండుగ రోజున నీళ్లు లేవు!

జగదాంబ కూడలి, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ నీటిసరఫరా విభాగం నిర్వాకంతో మహాశివరాత్రి పర్వదినం రోజున కుళాయి నీరందక జగదాంబ నుంచి టర్నర్ టౌల్రీ వరకు జనం అల్లాడిపోయారు. పూర్ణా మార్కెట్, టౌన్ కొత్తరోడ్డు, కురుపాం మార్కెట్, పాత పోస్టాఫీసు ఏరియాల్లో సరఫరా సమయం తగ్గించడంతో సమస్యలు వచ్చాయి.



ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

అక్కయ్యపాలెం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు గురువారం రైల్వే న్యూకాలనీలో ప్రశాంతంగా జరిగాయి. కేఎన్ఎం ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 116వ పోలింగ్ కేంద్రంలో ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరిగింది. ఇక్కడ 504 ఓట్లలో 408 పోలయ్యాయి. పాకలపాటి రఘువర్మ తరఫున టీడీపీ, జనసేన, గాదె శ్రీనివాసుల నాయుడుకు మద్దతుగా బీజేపీ నాయకులు, పీడీఎఫ్ మద్దతుతో బరిలో ఉన్న కోరెడ్ల విజయ తరఫున సీపీఎం నాయకులు శిబిరాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాన్ని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, ఏసీపీ లక్ష్మణమూర్తి, తహసీల్దార్‌లు పరిశీలించారు. దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, టీడీపీ ఇన్‌చార్జ్ సీతంరాజు సుధాకర్, వెల్లంకి భరత్, పొలమరశెట్టి శ్రీనివాస్, అకిరెడ్డి జగదీష్, బొడ్డేటి మోహన్, కొయిలాడ వెంకటేశ్ తదితరులు సందర్శించారు.


రైల్వే న్యూకాలనీలో పోలింగ్ కేంద్రం వద్ద ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తదితరులు

కంచరపాలెం: కంచరపాలెం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల్లో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ఇక్కడ ఏర్పాటు చేసిన 117వ పోలింగ్ స్టేషన్ వద్దకు మాధవధార, ఎన్ఏడీ, మురళీనగర్,జ్ఞానాపురం, తాటిచెట్లపాలెం తదితర ప్రాంతాల నుంచి ఉపాధ్యాయులు హాజరై తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మొత్తం 421 ఓట్లలో 371 పోలయ్యాయి. అవాంఛనీయ సంఘటనలు జరగలేదు.

రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అక్కయ్యపాలెం, ఫిబ్రవరి (ఆంధ్రజ్యోతి): శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ ఈఈ బి.సింహాచలం నాయుడు తెలిపారు. తాటిచెట్లపాలెం, రెడ్డితాటిచెట్లపాలెం, రైల్వే న్యూకాలనీ, శివాలయం, రామాలయం వీధులు, వేంకటేశ్వర కాలనీ, ఎనభై అడుగుల రోడ్డు, పట్నాయక్ వీధి, పరదేశమ్మ ఆలయం, సంతోషిమాత ఆలయాల వీధుల్లో కరెంట్ సరఫరా ఉండదన్నారు. అందుకోసం వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

సీతంపేట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ప్రపంచ స్వచ్ఛంద సంస్థల వేడుకలను వైజాగ్ ఎన్‌జీఓ ఫోరమ్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి మాట్లాడుతూ నగరంలో స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయమన్నారు. కోవిడ్ సమయంలోనూ, ప్లాస్టిక్ నిర్మూలన, మొక్కలు నాటడం, పేదరిక నిర్మూలన కార్యక్రమాల్లో జీవీఎంసీతో కలిసి స్వచ్ఛంద సంస్థలు పనిచేయడం అభినందనీయమన్నారు. నాగార్జున యూనివర్సిటీ మాజీ ఉపకులపతి ఆచార్య బాల మోహన్‌దాస్, నరవ ప్రకాశరావు, ఇతర అతిథులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశాలక్షి, డేవిడ్ రాజు, ప్రజ్ఞాన కుమార్, వాసు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నగర మేయర్ హరి వెంకటకుమారి, చిత్రంలో ఇతర ప్రముఖులు



విజయనగరంలో డీఆర్ఎం తనిఖీలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): విజయనగరం స్టేషన్‌లో డీఆర్ఎం లలిత్ బొహ్రా గురువారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఒకటో ప్లాట్‌ఫామ్‌లోని విశ్రాంతి గదులు, పరిశుభ్రత, ప్రయాణికులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, భద్రత చర్యలను పరిశీలించారు. క్యాటరింగ్ స్టాల్స్, కాలిబాట పైవంతెన, టికెట్ బుకింగ్ కార్యాలయం, స్టేషన్ ఆవరణను పరిశీలించి అభివృద్ధి పనుల పురోగతిని తెలుసుకున్నారు. ఏడీఆర్ఎం మనోజ్‌కుమార్ సాహు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విజయనగరం మీదుగా ఒకవైపు ప్రత్యేక రైళ్లు

ప్రయాణికుల సౌకర్యార్థం విజయనగరం మీదుగా దనపూర్ నుంచి చర్లపల్లికి ఒకవైపు ప్రత్యేక రైళ్లు ప్రవేశపెట్టామని సీనియర్ డీసీఎం కె.సందీప్ తెలిపారు. 07754 నంబరుతో దనపూర్‌లో గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు బయలుదేరిన రైలు శుక్రవారం సాయంత్రం 6.15 గంటలకు విజయనగరం, శనివారం ఉదయం 8.15 గంటలకు చర్లపల్లి చేరుతుందన్నారు. అలాగే 03299 నంబరు గల మరో ప్రత్యేక రైలు శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటలకు దనపూర్‌లో బయలుదేరి శనివారం సాయంత్రం 6.15 గంటలకు విజయనగరం, ఆదివారం ఉదయం 8.15 గంటలకు చర్లపల్లి చేరుతుందన్నారు.

బోసిపోయిన రైతుబజార్


సీతమ్మధార రైతుబజార్‌లో ఖాళీగా ఉన్న రైతులు, స్టాల్స్.

సీతమ్మధార, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): నిత్యం రద్దీగా కనిపించే సీతమ్మధార రైతుబజార్ గురువారం కొనుగోలుదారులు రాకపోవడంతో బోసిపోయింది. సీతమ్మధార, పీఅండ్‌టీ కాలనీ, మద్దిలపాలెం, కెఆర్ఎం కాలనీ, నక్కవానిపాలెం, టీపీటీ కాలనీ, సీతంపేట తదితర ప్రాంతాల నుంచి రోజూ పెద్ద సంఖ్యలో ఈ బజార్‌కు కూరగాయల కొనుగోలుకు వస్తుంటారు. ఇక్కడ సుమారు 153 స్టాల్స్ ఉన్నాయి. శని, ఆదివారాల్లో కొనుగోలుదారులతో కిక్కిరిసి ఉంటుంది. బుధవారం శివరాత్రి సందర్భంగా జాగరణ చేయడంతో రైతులు, కొనుగోలుదారుల రాక తగ్గింది. తెచ్చిన కూరగాయల్లో కొన్ని అమ్ముకోగలిగారు. సాయంత్రం బజార్‌కి వచ్చిన రైతుల వద్ద కూడా అమ్మకాలు మందకొడిగానే సాగాయి.



సీపీఐ నేత మృతికి సంతాపం

జ్ఞానాపురం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత ఫిష్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి, కేరళలోని ఎర్నాకులం జిల్లా సీపీఐ కార్యదర్శి పి.రాజు(73) అనారోగ్యంతో గురువారం మృతిచెందారు. ఆయన మృతి సీపీఐకి తీరని లోటని సీపీఐ రాష్ట్ర సహాయకార్యదర్శి జె.వి. సత్యనారాయణమూర్తి, ఆంధ్రప్రదేశ్ మత్స్యకార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నెయ్యల నాగభూషణరావులు సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రంజాన్ మాసం పవిత్రమైనది

మహారాణిపేట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మికంగా రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని ఎన్టీఆర్ వైద్యసేవ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్ అన్నారు. గురువారం మహారాణిపేటలోని మక్కా మసీదు సమీపంలో ముస్లింల రంజాన్ ఉపవాస దీక్ష అనంతరం స్వీకరించే హలీమ్ సెంటరును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఏటా ఇక్కడ హలీం సెంటర్‌ను నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు, మైనారిటీ నాయకులు ఐ.ఎం.ఫరూక్, అబ్దుల్ లతీఫ్, మున్నీర్ ఖాన్, బత్తిన నవీన్, జఫ్రుల్లా, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



మందుల కోసం వచ్చి ఊపిరి వదిలిన వ్యక్తి

మహారాణిపేట, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): మెడికల్ షాపు వద్దకు ఓ వ్యక్తి ఆయాస పడుతూ వచ్చి మందులు అడుగుతూ కుప్పకూలిపోయాడు. అతనిని ఆసుపత్రికి తరలించేందుకు 108 వాహనానికి ఫోన్ చేయగా, వారు ఆలస్యంగా స్పందించటంతో ఆ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. విజయనగరం జిల్లా మెరకముడిదాం మండలం బుదరాయవలసకు చెందిన వాసిరెడ్డి రమణ (60) గురువారం మధ్యాహ్నం అల్లిపురంలోని నీలమ్మ వేపచెట్టు ప్రాంతంలోని ఒక మెడికల్ షాపు వద్దకు వచ్చాడు. తనకు ఆయాసంగా ఉందని, మందులు కావాలని అడిగాడు. అడుగుతుండగానే అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. అక్కడ మెడికల్ షాపు యజమాని వెంటనే 108 సిబ్బందికి ఫోన్ చేశారు. వారు కొంత ఆలస్యంగా అక్కడికి చేరుకున్నారు. వారు వచ్చి ఆ వ్యక్తిని పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. పోలీసులకు ఈ విషయం తెలియడంతో వారు ఘటనా స్థలానికి చేరుకుని ఆ వ్యక్తి వివరాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు వచ్చేవరకు ఆ వ్యక్తి మృతదేహాన్ని కేజీహెచ్ మార్చురీకి తరలించారు.

మంచంపై నుంచి కిందపడి వ్యక్తి మృతి

మహారాణిపేట. ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): మంచంపై నుంచి పడి ఓ వ్యక్తి మృతి చెందాడు, గొల్లలపాలెం బంగారమ్మ మెట్ట ప్రాంతంలో నివాసం ఉంటున్న యనమల శ్రీనివాస్ (50) భార్యతో విభేదాల కారణంగా ఒంటరిగా ఉంటున్నాడు. ఇతనికి మద్యం అలవాటు ఉంది. మూడు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు రావటంలేదు. అనుమానం వచ్చిన చుట్టుపక్కలవారు టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు తలుపులు విరగ్గొట్టి లోపలకు వెళ్లగా శ్రీనివాస్ మంచం కింద పడి మృతి చెంది ఉన్నాడు. అనారోగ్య కారణంగా మృతి చెంది ఉంటాడని పోలీసులు అనుమానిస్తూ అతడి కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలియపరిచారు.

త్వరలోనే వైజాగ్ క్రూయిజర్

... 5వ పేజీ తరువాయి

వస్తున్నారు. ఏపీటీడీసీతో కలిసి జాయింట్ వెంచర్ కింద 'వైజాగ్ క్రూయిజర్' పేరుతో దీనిని నడపాలని విశాఖపట్నం పోర్టు యాజమాన్యానికి అనుమతుల కోసం దరఖాస్తు చేశారు. అది పోర్టు అధికారుల పరిశీలనలో ఉంది.

అన్ని వర్గాలకు అందుబాటులో

వైజాగ్ క్రూయిజర్‌ని అన్ని వర్గాలకు అందుబాటులో ఉంచాలని భావిస్తున్నాము. పుట్టినరోజు వేడుకలు, ఫ్రెండ్స్ పార్టీలు, పెళ్లిరోజు వేడుకలు చేసుకోవడానికి డెక్ పార్టీలు ఏర్పాటుచేస్తాము. అలాగే ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం విడివిడిగా ప్యాకేజీలు పెట్టి బృందాలుగా సముద్రంలోకి తీసుకువెళతాం. క్రూయిజర్‌లోనే ఉదయం టిఫిన్లు, మధ్యాహ్నం భోజనం, రాత్రి డిన్నర్ ఏర్పాట్లు ఉంటాయి. ఏ ప్యాకేజీ కావాలంటే అది ఎంచుకోవచ్చు. అనుమతులు రాగానే ప్యాకేజీల వివరాలు ప్రకటిస్తాం.
-సురేందర్‌సింగ్, గిల్ మెరైన్స్ యజమాని

నిమిషం ఆలస్యమైనా నో ఎంట్రీ

... 5వ పేజీ తరువాయి

12 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఏ జోన్ పరిధిలోని విద్యార్థులకు ఆ జోన్‌లోనే సెంటర్ ఇచ్చి దూరభారాన్ని తగ్గించారు.

సీసీ కెమెరాలు, స్క్వాడ్‌ల పర్యవేక్షణలో..

జిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన 87 పరీక్షా కేంద్రాల్లోని 1,400 గదుల్లో సీసీ కెమెరాలు అమర్చారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ సీసీ కెమెరాల లైవ్ స్ట్రీమింగ్ ఉంటుంది. అంతేకాకుండా నాలుగు ఫ్లైయింగ్ స్క్వాడ్లు, 9 సిట్టింగ్ స్క్వాడ్లు, ఆర్ఐవో, డీవీఈవో బృందాలు పరీక్షలను పర్యవేక్షిస్తాయి. పరీక్షాహాలులోకి ఇన్విజిలేటర్లు, విద్యార్థులు ఫోన్లు ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకువెళితే క్రిమినల్ చర్యలు తీసుకుంటారు. పరీక్షా కేంద్రాల పరిధిలో 144 సెక్షన్ విధించారు.

15 స్టోరేజీ పాయింట్లు...

పరీక్షలకు సంబంధించి మూడు సెట్‌ల ప్రశ్నపత్రాలను స్టోరేజ్ పాయింట్లుగా నిర్ణయించిన 15 పోలీస్ స్టేషన్లకు ఇప్పటికే తరలించారు. పరీక్ష రోజున ఇంటర్‌బోర్డు డ్రా తీసి ఏ నంబర్ సెట్ అనేది జిల్లా బోర్డు అధికారులకు తెలియజేస్తుంది. చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులు ఉదయం 8.30 గంటలకు స్టేషన్ల నుంచి డ్రాలో వచ్చిన సెట్‌ను తీసుకుని సెంటర్లకు వెళ్లాలి. 8.45 గంటలకు సెట్ ఓపెన్ చేసి 8.55 గంటలకుకు ప్రశ్నపత్రాలను విద్యార్థులకు అందజేయాలి.

విద్యార్థులు అరగంట ముందే చేరుకోవాలి..



జిల్లాలోని 87 కేంద్రాల్లో పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశాం. విద్యార్థులు అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవడం మంచిది. కేంద్రాల్లో సిబ్బంది, విద్యార్థులు డిజిటల్ పరికరాలు, ఫోన్లు తీసుకుని వెళ్లడానికి అనుమతి లేదు. ఎవరి వద్ద అయినా నిషేధిత పరికరాలు లభ్యమైతే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం. మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా సీసీ కెమెరాలు, స్క్వాడ్లు ఏర్పాటు చేశాం.
- ఆర్ఐవో మురళీధర్

వైసీపీ జిల్లా అధ్యక్షుని మార్పు?

... 5వ పేజీ తరువాయి

వర్గాలు పేర్కొంటున్నాయి. వైసీపీ జిల్లా అధ్యక్షుడుగా ప్రస్తుతం మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ కొనసాగుతున్నారు. అమర్‌నాథ్‌ను అనకాపల్లి జిల్లా చోడవరం నియోజకవర్గ సమన్వయకర్తగా అధిష్టానం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అమర్‌నాథ్ స్థానంలో మరొకరికి పార్టీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని అధిష్ఠానం నిర్ణయించినట్టు తెలిసింది. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యేలు తైనాల విజయ్‌కుమార్, వాసుపల్లి గణేష్‌కుమార్, మళ్ల విజయప్రసాద్ పేర్లను పరిశీలించినట్టు సమాచారం. మళ్ల విజయప్రసాద్ వ్యాపార నిమిత్తం ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంటున్నారని, అక్కడి నుంచి వచ్చి వెళుతున్నందున పార్టీ అధ్యక్ష బాధ్యతలను ఆయనకు ఇవ్వడం సముచితం కాదని జిల్లాకు చెందిన నేతలు కొందరు పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డికి చెప్పడంతో మిగిలిన ఇద్దరి పేర్లను పరిశీలనలోకి తీసుకున్నట్టు చెబుతున్నారు. తైనాల గతంలో పార్టీ జిల్లా అధ్యక్షుడిగా, పార్లమెంట్ పరిశీలకుడిగా పనిచేశారు. వీరిద్దరిలో అధ్యక్ష బాధ్యతలు ఎవరికి అప్పగించాలనే దానిపై క్యాడర్ నుంచి అభిప్రాయాలు సేకరించాల్సిందిగా ఉత్తరాంధ్ర సమన్వయకర్త కురసాల కన్నబాబును అధిష్ఠానం ఆదేశించిందని, ఆయన వచ్చేనెల ఒకటిన (శనివారం) నగరానికి వస్తారని చెబుతున్నారు. ఈ సమావేశానికి హాజరుకావాలని ఇప్పటికే పార్టీకి చెందిన కార్పొరేటర్లు, ఇతర నేతలకు సమాచారం అందింది.

విశాఖ జిల్లాలో 87.57%

... 5వ పేజీ తరువాయి

421కి 371 మంది (88.12 శాతం) ఓటు హక్కు వినియోగించుకున్నారు. జిల్లాలోని 13 పోలింగ్ కేంద్రాల్లో గురువారం ఉదయం ఎనిమిది గంటలకు పోలింగ్ ప్రారంభమైంది. మొదటి గంట కొంత మందకొడిగా సాగింది. తొమ్మిది గంటల తరువాత పుంజుకుంది. ఉదయం పది గంటలకు 21.7 శాతం, మధ్యాహ్నం 12 గంటలకు 44.04 శాతం, రెండు గంటలకు 79.54 శాతం, సాయంత్రం నాలుగు గంటలకు 87.57 శాతం పోలింగ్ జరిగింది. పోలింగ్ కేంద్రాల వద్ద విస్తృత బందోబస్తు ఏర్పాటుచేశారు. 144 సెక్షన్ అమలుచేశారు. పోటీలో ఉన్న అభ్యర్థుల పక్షాన మద్దతుదారులు హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటుచేసి ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్సీ రఘువర్మకు మద్దతుగా టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు హెల్ప్‌డెస్క్‌లలో సాయంత్రం వరకూ ఉన్నారు.

జిల్లా పరిశీలకుని పర్యటన

ఏయూ ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ రైల్వేన్యూకాలనీలో కేఎన్ఎం బాలికల పాఠశాలలో కేంద్రాన్ని తనిఖీ చేసి సిబ్బందికి సూచనలు చేశారు. కాగా కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి కలెక్టర్ ఆరు జిల్లాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు.

ఒమిక్స్ (పల్సస్)లో ఏబీఆర్‌వై దుర్వినియోగం

... 5వ పేజీ తరువాయి

హెచ్‌ఆర్ విభాగం చేసిందని, ఒకటి కంటే ఎక్కువ గ్రీవెన్స్ ఐడీలు ఉంటే ఖాతా పనిచేయదని అధికారులు చెప్పడంతో ఉద్యోగులు కంగుతిన్నారు. ఇప్పుడు ఎక్కడకు వెళ్లినా తమకు ఈపీఎఫ్ కట్టుకునే అవకాశం లేకుండా పోయిందని వాపోతున్నారు.

28న పరిష్కరిస్తామని హామీ

ఉద్యోగుల సమస్యలన్నింటినీ ఫిబ్రవరి 28న పరిష్కరిస్తామని ఉద్యోగులకు హెచ్‌ఆర్ విభాగం ద్వారా పల్సస్ యాజమాన్యం తెలియజేసింది. పెండింగ్ జీతాలతో పాటు ఈపీఎఫ్ ఖాతాల సమస్య కూడా పరిష్కరిస్తామని వెల్లడించింది. ఈ సంస్థను నిర్వహిస్తున్న 'పల్సస్ సీఈఓ గేదెల శ్రీనుబాబు' ఈపీఎఫ్ ఖాతాల స్తంభనలో తమ తప్పు లేదని చెప్పడం గమనార్హం.



ప్రేమసమాజం కౌంటింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు స్లిప్పులు అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



మల్కాపురంలో ఓటింగ్ తీరు పరిశీలిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చి

ఓటుకు పోటెత్తిన టీచర్లు



ఏయూ హైస్కూలులో ఓటు హక్కు వినియోగించుకున్న మహిళా ఉపాధ్యాయులు

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు టీచర్లు పోటెత్తారు. జిల్లాలో మొత్తం 13 కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. కలెక్టరేట్‌లోని కంట్రోల్ రూమ్ నుంచి కలెక్టర్ ఎంఎన్ హరేంధిరప్రసాద్ పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. భీమిలి, మల్కాపురంలో కేంద్రాలను నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి పరిశీలించారు. నడుపూరు హైస్కూల్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పరిశీలించగా, ఏయూ వద్ద దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఓటరు స్లిప్పులను పంపిణీ చేశారు. - విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి



ఏయూ హైస్కూలు పోలింగ్ కేంద్రంలో ఎన్నిక తీరును పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ చిరంజీవిరావు



ఉపాధ్యాయురాలికి సహకరిస్తున్న మహిళా పోలీసు




ఏయూ హైస్కూలు పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ తీరును పరిశీలిస్తున్న ఎన్నికల పరిశీలకుడు ఎంఎం నాయక్, కలెక్టర్ హరేంధిరప్రసాద్

తీరం... జన సంద్రం

శివరాత్రి జాగరణ అనంతరం సముద్ర స్నానాలు ఆచరించేందుకు భక్తులు తీరానికి వెల్లువలా తరలివచ్చారు. నగరంలోని ఆర్కే బీచ్, రుషికొండ, అప్పికొండ తీర ప్రాంతాలు జన సంద్రాన్ని తలపించాయి. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. గజ ఈతగాళ్లతో రక్షణ కల్పించారు. భీమిలి తీరాన్ని సీపీ శంఖబ్రత బాగ్చి పరిశీలించి, సిబ్బందికి సూచనలిచ్చారు.

- విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి



- శివరాత్రి పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు
- తరలివచ్చిన జనం
- కిక్కిరిసిపోయిన బీచ్ రోడ్డు

జన సంద్రాన్ని తలపిస్తున్న ఆర్కే బీచ్



భీమిలి తీరంలో భక్తుల పుణ్యస్నానాలు



కుటుంబ సభ్యులతో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు



ఆర్కే బీచ్‌లో ఇసుకతో శివలింగం తయారుచేసిన దృశ్యం



తీరంలో పూజలు చేస్తున్న మహిళలు

దాడి గ్రాండ్‌లో అగ్ని ప్రమాదం

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): డాబాగార్డెన్స్‌లోని దాడి ఎల్‌జే గ్రాండ్ హోటల్‌లో బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత అగ్నిప్రమాదం జరిగింది. విద్యుత్‌షార్ట్‌సర్క్యూట్ కారణంగా సెల్లార్‌లోని రిసెప్షన్ గదిలో కంప్యూటర్లు దగ్ధమయ్యాయి. సకాలంలో అగ్నిమాపకశాఖ అధికారులు మంటలను ఆర్పివేయడంతో పెనుప్రమాదం తప్పింది. టూటౌన్ సీఐ బి.తిరుమలరావు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. దాడి ఎల్‌జే గ్రాండ్‌హోటల్ సెల్లార్‌లో రిసెప్షన్‌తో పాటు జనరేటర్, లిఫ్ట్ గది ఉన్నాయి. గ్రౌండ్‌ఫ్లోర్‌లో హోండా షోరూం ఉంది. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత పొగలు వస్తున్నాయని కంట్రోల్‌రూమ్‌కు సమాచారం అందింది. అగ్నిమాపకశాఖ నిమిషాల్లో చేరుకుని మంటలను ఆర్పేశారు. గదుల్లో బసచేసివారిని పంపేశారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గోపాలపట్నం, పెందుర్తి/వేపగుంట: పలు ప్రాంతాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదని ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. ఇందిరానగర్, నర్సింహనగర్, రామకృష్ణానగర్, లక్ష్మీనగర్ గోపాలపట్నం, శ్రీనివాసనగర్, ఎన్ఏడీ, గాంధీనగర్, రెడ్డివీధి, గవరవీధి, సుసర్లాకాలనీ, సీతారామరాజునగర్, గుర్రమ్మపాలెం జేహెచ్‌సీ, గుర్రమ్మపాలెం, ముదపాక, సరిపల్లి, జంగాలిపాలెం, రాయవరపువానిపాలెం, నీలకంఠపురం, రాజయ్యపేట, ప్రహ్లాదపురం, శ్రీనివాసనగర్, గోశాల జంక్షన్, ఆర్టీసీకాంప్లెక్స్, సాయినగర్, ప్రియాగార్డెన్స్, టీవీటవర్ కాలనీలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 వరకు సరఫరా ఉండదన్నారు.

సినిమా గైడ్

- **శబ్దం :** సంగం, శారద, కిన్నెర, శ్రీలక్ష్మీనరసింహ- 2 (104 ఏరియా), సౌజన్య (గోపాలపట్నం), శ్రీకన్య (గాజువాక),
- **మజాకా :** శ్రీ వెంకటేశ్వర-1, రమాదేవి, శ్రీరామా, గోకుల్, కామేశ్వరి, ఊర్వశి (కంచరపాలెం), మౌర్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), లిఖిత (శ్రీహరిపురం),
- **డ్రాగన్ :** జగదాంబ, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), నటరాజ్-1 (పెందుర్తి),
- **తండేల్ :** శ్రీవెంకటేశ్వర, శ్రీలీలామహల్, నరసింహ(గోపాలపట్నం), అరుణ (పెదగంట్యాడ)
- **సంక్రాంతికి వస్తున్నాం :** మెలోడి, జగదాంబ, కాంతి, శ్రీనరసింహ (గోపాలపట్నం), లిఖిత (శ్రీహరిపురం), తాతా, రాములమ్మ (తగరపువలస)
- **డాకు మహారాజ్ :** శరత్, మోహిని కాంప్లెక్స్, శ్రీకన్య హెవెన్ (గాజువాక), గణేష్, సప్తగిరి (తగరపువలస)
- **గేమ్ ఛేంజర్ :** మెలోడి, సంగం, కామేశ్వరి, కన్య కాంప్లెక్స్, మోహిని కాంప్లెక్స్ (గాజువాక), సీతారామయ్య (పరవాడ), నటరాజ్-2 (పెందుర్తి) రాములమ్మ (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 33, టమాటా 13, వంకాయలు (తెలుపు) 20, వంకాయలు (నలుపు) 15, బెండకాయలు 42, పచ్చిమిర్చి 28, కాకరకాయలు 38, బీరకాయలు 64, ఆనపకాయ 16, కాలీఫ్లవర్ 18, క్యాబేజి 12, క్యారెట్ 28 దొండకాయలు 34, బంగాళదుంపలు 14, అరటికాయ (పె)7, మునక్కాడలు (కిలో) 60, అల్లం 52, బరబాటి 34, ముల్లంగి 20, నిమ్మకాయలు (కిలో) 65, బద్దచిక్కుడు 34, దోసకాయలు 24, వెల్లుల్లి 100, కొబ్బరికాయ 25, బీన్స్ (పెన్సిల్) 32, కీరదోస 24, కాప్సికమ్ 38, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 40 చిలగడదుంపలు 40, కంద64, దేముడుచిక్కుడు 44, గోరుచిక్కుడు 36, కూర పెండలం 26, బ్రకోలి 55 , నూల్‌కోల్ 30, పనసపొట్టు 200, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 60, కొత్తిమీర (పెద్దకట్ట) 15, పుదీన (కట్ట) 4, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 80, బూడిద గుమ్మడికాయ 30, కర్రపెండలం 22, మామిడి అల్లం 46, బొప్పాయి 42, జామకాయలు (కిలో) 60.

కోడిగుడ్లు (నెక్)

(వంద - రూ.లలో)	
విశాఖపట్నం	482
విజయనగరం	486
శ్రీకాకుళం	486

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	75
లైవ్ ధర	95
విత్ స్కిన్	160
స్కిన్‌లెస్	170

అప్పికొండ తీరంలో భక్తుల పుణ్య స్నానాలు



అప్పికొండ తీరంలో స్నానాలకు తరలివచ్చిన భక్తులు



కణితిలో శివుడికి పూజలు



మల్కాపురం శ్మశానవాటికలో శివుడికి పూజలు

ఉక్కుటౌన్‌షిప్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): అప్పికొండ పురాతన శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. బుధవారం రాత్రి జాగరణ చేసిన భక్తులు స్వామి దర్శనం అనంతరం సముద్ర స్నానాలు చేశారు. తీరం వద్ద సౌత్ ఏసీపీ టి.త్రినాథ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. చేశారు. సముద్రం లోపలకు వెళ్లకుండా కర్రలు, తాళ్లు కట్టారు. గజఈతగాళ్లను నియమించారు. మహిళల కోసం తాత్కాలింగా షెడ్లు ఏర్పాట్లు నిర్మించారు. ఏడు గుడుల వద్దే ఆటోలు, ద్విచక్ర వాహనాలు నిలిపివేయడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తలేదు.

ముగిసిన శివరాత్రి వేడుకలు...

అగనంపూడి: పెదమడక ఉమామహేశ్వర ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు ముగిశాయి. భక్తులు పూజలు, అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

మల్కాపురం శ్మశానవాటికలో

మల్కాపురం: స్థానిక శ్మశానవాటికలో శివుని విగ్రహం వద్ద కాటాకాపరులు పూజలు చేశారు. శివునికి విభూది, పాలతో అభిషేకం చేశారు. పూజలలో పలువురు భక్తులు పాల్గొన్నారు.

లింగోద్భవ సమయంలో పూజలు

కూర్మన్నపాలెం: శివరాత్రి సందర్భంగా లింగోద్భవ సమయంలో ఆలయాలు కిటకిటలాడాయి. వడ్లపూడి సీతారామలింగేశ్వర స్వామి ఆలయంలో రుద్రాభిషేకాలు, కల్యాణం చేశారు. కణితి కాళింగుల వీధిలో మంచు శివలింగం, తెలుకల వీధి ఉమా మార్కండేయస్వామి, మాతృశ్రీనగర్ శివాలయం, గణేష్‌నగర్ వినాయక ఆలయంలో రుద్రాభిషేకాలు, హోమాలు, పూజలు, కల్యాణోత్సవం నిర్వహించారు. కూర్మన్నపాలెం సంపత్ వినాయక ఆలయంలో శివలింగానికి పూజలు చేశారు. చట్టివానిపాలెం, ఆటోనగర్‌లో మహారుద్రాభిషేకం, దీపాలంకరణ, ఎర్రగెడ్డ కాలనీ లక్ష్మీగణపతి ఆలయంలో మహన్యాస, ద్వాదశ అభిషేకాలు, జ్యోతిర్లింగ ఆరాధన, మహారుద్రాభిషేకం చేశారు.



పెదమడక శివాలయం వద్ద అన్నసమారాధన





వడ్లపూడిలో పూజలందుకున్న శివుడు, శివపార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

నేవీలో స్క్రాప్ మెటల్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభం



స్క్రాప్ యంత్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): తూర్పు నౌకాదళం డాక్‌యార్డులో మెటల్ స్క్రాప్ ప్రాసెసింగ్ యూనిట్‌ను గురువారం ప్రారంభించారు. ఇక్కడ యుద్ధ నౌకలు, సబ్‌మెరైన్లు, ఇతర అనుబంధ నౌకల నిర్వహణ, మరమ్మతులు నిర్వహిస్తున్నారు. వీటి వల్ల వచ్చే కార్బన్ వ్యర్థాలను తగ్గించడానికి, తుక్కు సేకరించి ఒకేచోట ప్రాసెసింగ్ చేసే యూనిట్‌ను ప్రారంభించారు. దీనికోసం ప్రత్యేకంగా జిబ్ క్రేన్‌ను సమకూర్చారు. ఇది తుక్కు తరలింపు, ప్యాకింగ్‌లో ఉపయోగపడుతుందని నేవీ వర్గాలు తెలిపాయి.

భగవద్గీత పఠనంతో బహుళ ప్రయోజనాలు

- మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు



మాట్లాడుతున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

శ్రీనగర్, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): భగవద్గీత పఠనం, గాయత్రీ మంత్రంతో బహుళ ప్రయోజనాలు చేకూరుతాయని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. శ్రీరామ్‌నగర్‌లో గురువారం గాయత్రీ పరివార్ ఆధ్వర్యంలో నిర్వహించిన గాయత్రీ మహా యజ్ఞంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దైవ సేవ కోసం కొంత సమయం కేటాయిస్తే ఆత్మ సంతృప్తి ఉంటుందన్నారు. దేశాభివృద్ధిలో యువత ప్రధాన పాత్ర పోషించాలన్నారు. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ మనిషిలో మార్పునకు గాయత్రీ మంత్రం దోహదపడుతుందన్నారు. డాక్టర్ చిన్మయ పాండే ఆధ్వర్యంలో గాయత్రీ ప్రాణ ప్రతిష్ఠ, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజాన రామారావు, టీఎస్సార్ టీబీకే కళాశాల చైర్మన్ తలశిల బలరామకృష్ణ, నేతలు పప్పు రాజారావు, సురేంద్ర, సుబ్బరాజు, భక్తులు పాల్గొన్నారు.

ల్యాబ్ పరికరాలపై ఏయూ అధికారుల ఆరా

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని పార్మా అండ్ ఫుస్టింగ్ ల్యాబ్‌కు మంజూరైన పరికరాలను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమైన అధికారుల తీరుపై 'ఏయూకు ఎందుకంత నిర్లక్ష్యం' శీర్షికన బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనంపై అధికారులు స్పందించారు. దీనిపై రిజిస్ట్రార్ వివరాలు తెలుసుకున్నట్టు సమాచారం. కొత్త వీసీ వచ్చిన తరువాత కీలక నిర్ణయాన్ని తీసుకునే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈలోగా వారంటీ పూర్తైన పరికరాలపై నిపుణుల సలహా తీసుకోనున్నారు. బకాయి పడిన బిల్లుల చెల్లింపుల విషయాన్ని వీసీతో చర్చించి నిర్ణయం తీసుకుంటారని చెబుతున్నారు. కాగా రూ.కోట్ల విలువజేసే పరికరాలు నిరక్ష్యంగా వదిలేయడంపై వర్సిటీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. పలువురు సీనియర్ ప్రొఫెసర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

దేశ ప్రగతికి యువ వైద్యులు కృషిచేయాలి

- గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉచిత వైద్య సేవలందించాలి
- మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు



వెంకయ్యనాయుడుకు జ్ఞాపిక అందిస్తున్న వైద్యులు

బీచ్ రోడ్డు, ఫిబ్రవరి 27, (ఆంధ్రజ్యోతి): దేశ ప్రగతికి యువ వైద్యులు కృషి చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం నిర్వహించిన ఆంధ్ర మెడికల్ కాలేజీ 97వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పక్కా ప్రణాళిక, కఠోర శ్రమతో లక్ష్యం చేరుకుంటారన్నారు. డాక్టర్‌గా పట్టా పొందిన తరువాత యువ వైద్యులు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలని సూచించారు. వైద్య రంగంలో సరికొత్త చరిత్ర సృష్టించేలా యువత ముందుకు సాగాలనిన్నారు. ఏ దేశానికి వెళ్లినా మాతృభూమిని మర్చిపోకూడదని సంస్కృతి, సంప్రదాయాలకు కట్టుబడి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఇండియన్ సొసైటీ ఆఫ్ ఓటాలజీ మాజీ ప్రెసిడెంట్ డాక్టర్ ఎస్‌కేఈ అప్పారావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.బుచ్చిరాజు, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద, వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ వి.మన్మథరావు, డాక్టర్ జి.రాజేంద్రప్రసాద్ వైద్య విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నైట్‌ఫుడ్‌కోర్ట్‌పై తగిన నిర్ణయం తీసుకోండి

- జీవీఎంసీకి పురపాలకశాఖ ఆదేశం

విశాఖపట్నం, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి): పాతజైలురోడ్డులోని నైట్ ఫుడ్‌కోర్టుని తొలగించడం లేదా క్రమబద్ధీకరించేందుకు నిర్ణయం తీసుకోవాలని జీవీఎంసీ అధికారులను రాష్ట్ర పురపాలకశాఖ డిప్యూటీ కార్యదర్శి కె.ఈశ్వరి ఆదేశించారు. దీనికి జీవీఎంసీ అనుమతి లేదని, ఆదాయం సమకూరడం లేదు కాబట్టి, ఫుడ్‌కోర్ట్‌ను తొలగించడం లేదా క్రమబద్ధీకరించడం ద్వారా ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలని జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ పరపాలకశాఖ అధికారులకు గత నెల 31న ఫిర్యాదుచేశారు. దీనిపై స్పందించి ఆదేశాలు వెలువడ్డాయి.

'గొన్నా' లో నేడు జాబ్ మేళా

అగనంపూడి, ఫిబ్రవరి 27 (ఆంధ్రజ్యోతి):గొన్నవానిపాలెంలోని గొన్నా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల కార్యదర్శి గొన్నా హేమచంద్‌నాయుడు తెలిపారు.బీటెక్, బీఫార్మసీ, ఎంటెక్, ఎం.ఫార్మసీ, ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులు హాజరుకావచ్చన్నారు. ఉదయం 9.30 గంటలకు ఇంటర్వ్యూలు ప్రారంభమవుతాయని, వివరాలకు 96428 29352 నంబరులో సంప్రతించాలని సూచించారు.

ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

గాజువాక, ఫిబ్రవరి 27(ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక గురువారం ప్రశాంతంగా ముగిసింది. గాజువాక, పెదగంట్యాడ మండలాల్లో 809 మంది ఓట్లకు గాను 710 పోలయ్యాయి. రెండు పెదగంట్యాడ మండలంలో ఐదు గురు, గాజువాక మండలంలో 94 మంది ఓటు వేయలేదు. గాజువాక జెడ్పీ హైస్కూల్ కేంద్రంలో ఏర్పాట్లపై ఓటర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. మండుటెండలో భారీ క్యూలైన్లో గంటలకొద్దీ నిలుచోవాల్సి వచ్చిందన్నారు. ఎన్నికల డీటీ పట్టనట్టుగా వ్యవహరించారన్నారు. ఇబ్బందుల మధ్య కొంతమంది వెనుదిరిగారు.



పెందుర్తిలో ఓటు వేసేందుకు క్యూలో టీచర్లు

మల్కాపురం: స్థానిక జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ములగాడ మండలపరిధిలో 166 ఓట్లకు 154 మంది ఓటు వేశారు. హార్బర్ ఏసీపీ కాళిదాస్ పర్యవేక్షణలో సీఐ సంపతరావు విద్యాసాగర్ బందోబస్తు నిర్వహించారు. జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో కేంద్రాన్ని సీపీ శంఖబ్రతబాగ్చి పరిశీలించి, సూచనలిచ్చారు.

గోపాలపట్నం: స్థానిక జడ్పీ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో 369 ఓట్లకు గాను 341 ఓట్లు పోలయ్యాయి. 92.4 శాతం ఓటింగ్ నమోదైంది. అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ గొలగాని అప్పారావు బందోబస్తు నిర్వహించారు. ఏసీపీ పృథ్వీతేజ్ సందర్శించారు.

పెందుర్తి: నియోజకవర్గ పరిధిలోని పెందుర్తి, సబ్బవరం, పరవాడ మండలాల్లో ఏర్పాటుచేసిన మూడు పోలింగ్ కేంద్రాల్లో 1,132 ఓటర్లకు గాను 1,035 మంది ఓటు వేశారు. 91.43 పోలింగ్ శాతం నమోదయింది. ఉపాధ్యాయులు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు రెడ్డి నారాయణరావు ఓటింగ్ సరళిని పరిశీలించారు.



గాజువాకలో ఓటు వేసి వస్తున్న ఉపాధ్యాయులు



నడుపూరు పోలింగ్ కేంద్రం ఎమ్మెల్యే పల్లా, నేతలు